సాక్షి 24|7

కామారెడ్డి

బుధవారం 3-1-2018

వేడి మొదలైంది

- సాధారణ ఎన్నికలకు 15 నెలల ముందే..
- పావులు కదుపుతున్న పార్టీలు
- వలసలను ప్రోత్సహిస్తున్న నేతలు
- పంచాయతీ ఎన్నికల నాటికి మరింత జోరు..



సాధారణ ఎన్నికలు సమీపించకముందే ఎన్నికల వేడి మొదలైంది. టికెట్లు ఆశిస్తున్న నేతలు పావులు కదుపుతున్నారు. వలసలను ప్రోత్సహిస్తుండడంతో కండువాలు రంగులు మారుతున్నాయి. వ్యక్తిగత లాభం, పదవులకోసం పలువురు పార్టీలు మారుతున్నారు. పంచాయతీ ఎన్నికల నాటికి రాజకీయం జోరు మరింత పెరగనుంది.

సాక్షి, కామారెడ్డి:

సాధారణంగా ఎన్నికల వేళ ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వలసలు వెళ్లడం కనిపిస్తుంది. ముఖ్య నేతలపై అసంతృప్తితో ఉన్నవారు, వ్యక్తిగత లాభం ఆశించే వాళ్లు, పదవులు లభిస్తాయన్న ఆశతో ఉన్నవాళ్లు పార్టీలు ఫిరాయిస్తుంటారు. అయితే సార్వత్రిక ఎన్నికలకు ఇంకా 15 నెలల సమయం ఉన్నా.. అప్పుడే రాజకీయ పార్టీలు వలసలను ప్రోత్సహిస్తుండడంతో వలసల సీజన్ మొదలైందన్న చర్చ జరుగుతోంది. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో వలసల పర్వం కొనసాగుతోంది. జిల్లాలో ఇటీవల మొదలైన వలసల పర్వం పంచాయతీ ఎన్నికల

- మిగతా 2లో..

జల వెలుగులు



విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న టర్బయిన్

- వివరాలు 2లో

- నిజాంసాగర్‌లో రెండు టర్బయిన్ల ద్వారా విద్యుదుత్పత్తి
- రోజుకు 7.03 మెగావాట్లు..
- నెలరోజుల్లో 3.125 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి
- ఆధునికీకరిస్తే మరింత మెరుగయ్యే అవకాశం

రాష్ట్రంలోని మొట్టమొదటి జల విద్యుదుత్పత్తి కేంద్రంలో జల వెలుగులు విరజిమ్ముతున్నాయి. యాసంగి పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టునుంచి నీటిని విడుదల చేస్తుండడంతో రెండు టర్బయిన్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. – నిజాంసాగర్

ఇంటి దుప్పట్లే దిక్కు

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో కానరాని సర్కారు బెడ్‌షీట్లు
- బీరువాల్లోనే మూలుగుతున్నా పట్టించుకోని అధికారులు

- వివరాలు 7లో

‘భగీరథ’ దేశానికే ఆదర్శం

- ప్రతి ఇంటికి నీరిస్తాం
- నెలలోపు కనెక్షన్లు పూర్తి..
- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- దేశాయిపేటలో నల్లా కనెక్షన్లు ప్రారంభం

- వివరాలు 2లో



నల్లాను ప్రారంభిస్తున్న మంత్రి పోచారం

నిజామాబాద్ కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్‌రావు

- వివరాలు 2లో

నిజామాబాద్ కలెక్టర్‌గా ఎంఆర్‌ఎం రావు

సాక్షిప్రతినిధి, నిజామాబాద్:

నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్ రావు నియమితుల య్యారు. నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులో ఎట్టకేలకు రెగ్యు లర్ కలెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్‌గా ఎంఆర్‌ఎం రావు నియమితులయ్యారు. గతంలో కలెక్టర్‌గా పనిచేసిన యోగితారాణా 2017 ఆగస్టు 17న బదిలీ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఇన్‌చార్జి కలెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఎంఆర్‌ఎం రావు ప్రస్తుతం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలో జాయింట్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఎంఆర్‌ఎం రావు గతంలో కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఫిషరీస్ సెక్రెటరీగా పనిచేశారు. డిప్యూటేషన్‌పై తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్నారు. ఈయన డిప్యూటేషన్‌ను మూడేళ్లు పొడిగిస్తూ గతేడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయశాస్త్రంలో బీఎస్సీ, ఎంఎస్సీ చదివారు.

సబ్ కలెక్టర్‌గా అనురాగ్ జయంతి

బోధన్ : బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ బదిలీ అయ్యారు. కొత్త సబ్ కలెక్టర్‌గా యువ ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి వస్తున్నారు. 2015 బ్యాచ్‌కు చెందిన అనురాగ్ జయంతి ఏపీలోని విశాఖ పట్టణానికి చెందిన వారు. ఈయనకు బోధన్ తొలి పోస్టింగ్. గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్‌ఎంసీకి అడిషనల్ కమిషనర్‌గా సిక్తా పట్నాయక్‌కు పోస్టింగ్ ఇచ్చారు. సిక్తా పట్నాయక్ 2016 డిసెంబర్ 2 నుంచి బోధన్ సబ్ కలెక్ట ర్‌గా పని చేస్తున్న విషయం తెలిసిందే.

‘భగీరథ’ దేశానికే ఆదర్శం

బాన్సువాడ:

మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శమని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ పథకం గురించి తెలుసుకొని ప్రశంసించారని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దేశాయిపేట గ్రామంలో మొట్టమొదటి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఉచితంగా నల్లా కనెక్షన్ ఇస్తామన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 4 లక్షల ఇళ్లు ఉన్నాయని, వారికి ఈనెలాఖరులోపు ఉచితం నల్లా కనెక్షన్లు ఇస్తామని తెలి పారు. యాసంగిలో వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ. 4,600 కోట్లు ఖర్చు చేస్తున్నామని, కాళేశ్వరం ఎత్తిపోతలకు విద్యుత్తు ఖర్చులకు రూ. 4,800 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరందితే నిజాంసా గర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద మూడు పంటలు వేసుకో వచ్చన్నారు.

దేశాయిపేట గ్రామంలో 704 ఇళ్లకు ఉచితంగా నల్లా కనెక్షన్లు ఇచ్చామని కలెక్టర్ సత్యనారాయణ తెలి పారు. భగీరథ పనులు వేగంగా సాగుతున్నాయని, జిల్లాలో 30 వేల ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇస్తా మన్నారు. కార్యక్రమంలో జేసీ సత్తయ్య, ఆర్డీవో రాజేశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్‌గౌడ్, ఎంపీపీ రేష్మాబేగం ఎజాస్, సర్పంచ్ జ్యోతి ప్రకాశ్, ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, టీఆర్‌ఎస్ నాయకులు ఎర్వల కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, అలీముద్దీన్ బాబా, శ్రావ ణ్‌కుమార్, విఠల్, మోహన్ నాయక్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పోచారం, కలెక్టర్

గల్ఫ్ నుంచి తిరిగి వచ్చిన కార్మికులను ఆదుకోవాలి

గవర్నర్‌ను కోరిన బీజేపీ నాయకులు



గవర్నర్ నర్సింహన్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆర్మూర్: రాష్ట్రం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి తిరిగి వచ్చిన కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గవర్నర్ నర్సింహ న్‌ను కోరామని ప్రవాస భారతీయుల సంక్షేమ, హక్కుల వేదిక రాష్ట్ర అధ్య క్షుడు కోటపాటి నర్సింహనాయుడు తెలిపారు. మంగళవారం హైదరా బాద్‌లోని గవర్నర్ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో గల్ఫ్ బాధిత కుటుంబాలతో కలిసి గవర్నర్‌ను కలిసి గల్ఫ్ బాధితుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. రాష్ట్రం నుంచి పది లక్షల మందికి పైగా గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న వారు ఉన్నారని, మరో పది లక్షల మందికి పైగా గతంలో గల్ఫ్ దేశాలకు వెళ్లి వచ్చి స్థానికంగా కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని గడుపు తున్నారని పేర్కొన్నారు.

మూడున్నరేళ్లలో 431 మంది గల్ఫ్ దేశాల్లో మృతి చెందారని ప్రభుత్వమే నిర్ధారించిందన్నారు. గల్ఫ్ బాధితుల కోసం రూ. వెయ్యి కోట్లతో మైగ్రెంట్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఇతర దేశాల నుంచి తిరిగి వచ్చిన వారికి పావలా వడ్డీతో రుణాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటా గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లు కేటాయించాలని, గల్ఫ్‌లో మృతి చెంది న వారి కుటుంబాలకు రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

వేడి మొదలైంది

మొదటిపేజీ తరువాయి

నాటికి మరింత వేగం పుంజుకుంటుందని భావి స్తున్నారు.

ఎల్లారెడ్డిలో రాజకీయ జోరు..

కామారెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసిన వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఇటీవలే తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సుభాష్‌రెడ్డి.. ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్టు రేసులో నిలుస్తారన్న ప్రచారం ఉంది. ఇక్కడ ఇప్పటికే నల్లమడుగు సురేందర్, జమునా రాథోడ్‌లు టికెట్టు ఆశిస్తున్నారు. దీంతో ఎల్లారెడ్డి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రసకందా యంలో పడింది. సుభాష్‌రెడ్డికి జహీరాబాద్ ఎంపీ టికెట్టు ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది.

పోచారం ప్రాజెక్టు ఎత్తు పెంపు విషయంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలంతా పాదయాత్ర చేశారు. ఎత్తుపెంపు అంశంతో పాటు ఇతర అంశాల్లో ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్ గత ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ టికెట్టు దక్కకపోవడంతో టీఆర్‌ఎ స్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీఆ ర్‌ఎస్ నాయకత్వం ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేర లేదు. దీంతో ఆయన కొంత కాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఏ స్టాండ్ తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వరుసగా గెలుస్తూ వస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లోనూ తన సత్తా చాటుకునేందుకు అప్పుడే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇటీవల కొత్త పంచాయతీల ఏర్పాటు అంశాన్ని తనకు అనుకూలంగా మలచుకుంటున్నారు. పంచాయతీ కావాలంటే గ్రామస్తులంతా గులాబీ కండువా కప్పుకోవాలని ఆయన కోరడంతో నియోజక వర్గంలో దాదాపు 20 గ్రామాలకు చెందిన ప్రజలు టీఆ ర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

కామారెడ్డి నియోజకవర్గంలోనూ..

కామారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గంప గోవ ర్ధన్ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలతో ఊరూరా తిరుగుతున్నారు. ఎక్కువ సమయం స్థానికంగానే ఉంటున్నారు. ఇతర పార్టీలకు చెందిన నేతలను పార్టీలో చేర్చుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇటీవల బీబీపేట ఉపసర్పంచ్ సత్తయ్యను టీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి వాటి విష యంలో ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. వ్యక్తిగత లాభాలు పొందిన వారు తమకు ఎన్నికల్లో ఎంతో కొంత మేలు చేస్తారన్న భావ నతో ఉన్నారు. అభివృద్ధి పనులకు భారీ ఎత్తున నిధులు వస్తుండడంతో వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు.

నియోజక వర్గంలో పట్టుకోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత ష బ్బీర్‌అలీ సైతం శ్రమిస్తున్నారు. ఇతర పార్టీల నేతలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నారు. వివిధ కులాలు, సం ఘాలు, సంస్థలకు సంబంధించి భవనాల నిర్మాణాల కు ఎమ్మెల్సీ నిధులను కేటాయించడం ద్వారా వారి మ ద్దతు పొందాలని చూస్తున్నారు. గత నెల 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ తీసి క్యాడర్‌లో జోష్ నింపారు.

బాన్సువాడ నియోజకవర్గంలో..

నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి హవా కొనసాగుతోంది. నిరంతరం తన నియోజక వర్గంలో ఏదో ఒక గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అభివృద్ధి పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాసుల బాల్‌రాజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని ఎస్సారె స్పీకి తరలించడాన్ని నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసనలు చేశారు. మల్యాద్రిరెడ్డి అనే విద్యావ్యాపార వేత్త సేవా కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ నేతగా వెలుగులోకి వచ్చారు.

జుక్కల్‌లో..

ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన జుక్కల్‌లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే హన్మంత్ సింధే నిత్యం ప్రజలతో ఉంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పలు మార్లు పనిచేసిన కాంగ్రెస్ నేత సౌదాగర్ గంగారాం సైతం పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇటీవల నియో జక వర్గంలోని అన్ని మండలాల్లో ఆయన సభలు, సమావేశాలు నిర్వహించి, కార్యకర్తల్లో జోష్ నింపారు. రెండు పార్టీల నాయకులు పోటాపోటీగా కార్యక్ర మాలు నిర్వహిస్తూ బలం పెంచుకోవడానికి కృషి చేస్తు న్నారు.

జల వెలుగులు

నిజాంసాగర్(జుక్కల్):

గతేడాది కురిసిన వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ఉమ్మడి నిజా మాబాద్, కామారెడ్డి జిల్లాలో యాసంగి పంటల సాగు కోసం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో జల విద్యుదుత్పత్తి జరుగుతోంది. విద్యు దుత్పత్తి కేంద్రంలోని రెండు టర్బయిన్ల ద్వారా రోజుకు 7.03 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. డిసెంబ ర్‌లో 3.125 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి నట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. ఈ ఏడాది 7.0188 మిలియన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేశామ న్నారు.

ఆధునికీకరిస్తే..

1954 సంవత్సరంలో నిజాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా హెడ్‌స్లూయిస్ వద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మూడు టర్బయిన్ల ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.. ఒక్కో టర్బయిన్ సామర్థ్యం 5 మెగావాట్లు. దశాబ్దం క్రితం ఒక టర్బయిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. అప్పటినుంచి దానికి మరమ్మతులు చేయించకపోవ డంతో రెండు టర్బయిన్ల ద్వారానే విద్యుత్ ఉత్పత్తి అవు తోంది. దీంతో విద్యుదుత్పత్తి కేంద్రం సామర్థ్యం 10 మెగావాట్లకు పడిపోయింది. టర్బయిన్లను ఆధునికీక రిస్తే విద్యుదుత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది.

ఐదేళ్లలో విద్యుదుత్పత్తి వివరాలు

ఏడాది	విద్యుదుత్పత్తి (మిలియన్ యూనిట్లలో)
2013-14	12.9452
2014-15	7.1956
2015-16	0.0945
2016-17	3.837
2017-18 (డిసెంబర్ వరకు)	7.0188

అనుమానం పెనుభూతమై..

బోధన్ టౌన్(బోధన్):

అనుమానం పెనుభూతమై ఓ ఇల్లాలిని బలిగొంది.. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త మద్యం మత్తులో ఆమెను దారుణంగా హత మార్చాడు. సాధారణ మృతిగా చిత్రీకరించేందుకు యత్నించాడు. మరి కొద్ది సేపట్లో అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉండగా మృతురాలి ఒంటిపై గాయాలు కనిపించడంతో ఆమె సోదరుడు పోలీసులకు ఫిర్యాదుతో అసలు విషయం బయటపడింది. బోధన్ సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. పట్టణంలోని రాకాసీపేట కాలనీకి చెందిన సలిగింజ రాములు, లక్ష్మి


లక్ష్మి మృతదేహం

(45) దంపతులకు కుమారుడు ఉన్నాడు. కామ్‌దార్‌గా పని చేసే రాములు మద్యానికి బానిసయ్యాడు. భార్యపై అనుమానంతో తరచూ గొడవ పడే వాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో భార్యతో గొడవ పడ్డాడు.

భార్యను కొట్టి చంపిన భర్త
- సాధారణ మృతిగా నమ్మించే యత్నం
- మృతురాలి అన్న ఫిర్యాదుతో వెలుగులోకి..
- బోధన్‌లో ఘటన

మద్యం మత్తులో ఉన్న అతడు కర్ర, పారతో లక్ష్మిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

ఇంటికి వచ్చిన కుమారుడికి ఇంటి బయట పడి ఉన్న తల్లి మృతదేహాన్ని గమనించి ఇంట్లోకి తీసుకెళ్లాడు. అనంతరం తల్లి మృతి విషయాన్ని బంధువులకు ఫోన్ చేసి సమాచారమిచ్చాడు. అందరూ సాధారణ మృతిగా భావించారు. అయితే, మంగళవారం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా మృతురాలి తల, ఒంటిపై గాయాలు కనిపించడంతో ఆమె అన్న పోశెట్టికి అనుమానం వచ్చింది. దీంతో తన చెల్లెలు ఎలా చనిపోయిందో చెప్పాలని కుటుంబ సభ్యులను నిలదీశాడు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తండ్రి, కొడుకులపై ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించి, భర్తపై కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

SUICIDE


నర్సింహులు (ఫైల్)

దోమకొండ: అనారోగ్యంతో బాధ పడుతోన్న ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ముత్యంపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నరేందర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పున్న చిన్న నర్సింహులు (62), లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిపించగా, కుమారుడు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. కొంత కాలంగా ఆస్తమా వ్యాధితో బాధ పడుతున్న నర్సింహులు మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా అస్పత్రికి తరలించారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి



నందిపేట్ (ఆర్మూర్): ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. నందిపేట ఎస్సై సంతోష్‌కుమార్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన కోనేరు పోశెట్టి (68) రోజు లాగే శనివారం రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. కుటుంబ సభ్యులు తెల్లువారుజామున లేచి చూడగా కనిపించకుండా పోయాడు. దీంతో చుట్టు పక్కల ఇళ్లతో పాటు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే, మంగళవారం గ్రామ సమీపంలోని రఘుపతి చెరవులో పోశెట్టి మృతదేహం కనిపించింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

మతి స్థిమితం లేని వ్యక్తి..



నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): నగరంలోని బైపాస్‌రోడ్డులో మతి స్థిమితం లేని ఓ వ్యక్తి మృతి చెందాడని మూడో టౌన్ ఎస్సై కృష్ణ మంగళవారం తెలిపారు. గౌతంనగర్ బైపాస్ రోడ్డు వద్ద మృతదేహం పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతుడి గురించి ఆరా తీయగా, అతను గత కొద్ది రోజులుగా అక్కడే భిక్షాటన చేస్తూ సంచరించే వాడని తేలింది. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి పోస్టుమార్టం గదికి తరలించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే మూడో టౌన్ ఠాణాలో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

చిన్న నిర్లక్ష్యం ప్రాణం తీసింది!

నాగిరెడ్డిపేట:

ఎన్నో ఆశలతో అప్పు చేసి మరీ ఎకరం భూమి కౌలుకు తీసుకున్నాడు. అందులో పంట పండించి చేసిన అప్పులను తీర్చి కుటుంబాన్ని పోషించాలనుకున్నాడు. అయితే, మోటార్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్ల విషయంలో చేసిన చిన్న నిర్లక్ష్యం అతడి ప్రాణాలను బలిగొంది. వివరాలు.. నాగిరెడ్డిపేట మండలం ధర్మారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో గల కన్నారెడ్డికి చెందిన మాటూర్ ప్రవీణ్‌కుమార్ (25) గ్రామ శివారులో కొంత భూమి ఉంది. దాని పక్కనే ఉన్న వేరే వ్యక్తికి చెందిన ఎకరం భూమిని కౌలుకు తీసుకున్నాడు. అందులో ఉన్న బోరు కోసం ఊతకర్ర సాయంతో సర్వీస్ వైరును లాగారు. సర్వీస్ వైరుకు మరో వైరును కలుపుతూ బోరు కనెక్షన్ ఇచ్చారు. వైరు జాయింట్ చేసిన ప్రాంతంలో ప్లాస్టర్

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి


వివరాలు నమోదు చేసుకుంటున్న ఎస్సై శేఖర్


ప్రవీణ్‌కుమార్ (ఫైల్)


భర్త మృతితో రోదిస్తున్న లావణ్య

వేయకుండా అలాగే వదిలేశారు. అయితే, మంగళవారం వేకువజామున సర్వీస్ వైరుకు ఊతంగా పాతిన కర్ర విరిగి కింద పడిపోయింది. నారుమడి చుట్టూ రక్షణగా ఏర్పాటు చేసిన ఇనుప తీగపై సర్వీస్‌వైరు పడి దానికి కరెంట్ సరఫరా జరిగింది. అయితే, రోజులానే మంగళవారం ఉదయం నారుమడిని చూసేందుకు వచ్చిన ప్రవీణ్‌కుమార్ వైరు పడిన విషయాన్ని గమనించలేదు. ప్రమాదవశాత్తు ఇనుప తీగను తాకడంతో షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందాడు. వేకువజామునే పొలానికి వెళ్లిన భర్త చాలాసేపటి వరకు ఇంటికి రాకపోవడంతో భార్య లావణ్య పొలానికి వెళ్లింది. విగత జీవిగా పడి ఉన్న భర్తను చూసి బోరున విలపించింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని కంటతడి పెట్టారు. కేసు దర్యాప్తులో ఉంది.

పెద్దదిక్కు కోల్పోయారు

ప్రవీణ్‌కుమార్ మృతితో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. ప్రవీణ్‌కుమార్ తల్లి రాజమ్మతో పాటు భార్య లావణ్య, ఆరు నెలల వయసున్న కొడుకు ఉన్నారు. తండ్రి దాచయ్య రెండేళ్ల క్రితం మృతి చెందగా, అప్పటి నుంచి కుటుంబ పోషణ భారం అతడిపైనే పడింది. అయితే, ప్రవీణ్ మృతితో అతని కుటుంబం రోడ్డున పడింది.

ఫోన్ పోయింది.. గుండె ఆగింది

మాచారెడ్డి సంతలో ఘటన



మాచారెడ్డి: ఫోన్ చోరీకి గురికావడంతో ఓ వ్యక్తి గుండె ఆగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని లచ్చాపేట్ గ్రామానికి చెందిన భూసలింగం(65) మంగళవారం మాచారెడ్డి చౌరస్తాలోని సంతకు వచ్చి, కూరగాయలు కొనుగోలు చేశాడు. అనంతరం ఫోన్ మాట్లాడుతూ నడుస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ లాక్కుని పరుగెత్తసాగాడు. ఒక్కసారిగా ఆందోళనకు గురైన భూసలింగం ఫోన్ ఫోన్ అని అరుస్తూ కుప్పకూలిపోయాడు. స్థానికులు మాచారెడ్డి చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మరణించాడు.

రెండు చోట్ల షార్ట్ సర్క్యూట్.. రూ.10 లక్షల ఆస్తి నష్టం

వేర్వేరు చోట్ల జరిగిన రెండు అగ్ని ప్రమాదాల్లో సుమారు రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. ధర్పల్లి మండలం కేశారంలో పెంకుటిల్లు దగ్ధం కాగా, పెర్కిట్-మామిడిపల్లిలో గల గోదాం కాలి బూడిదైంది.

ధర్పల్లి(నిజామాబాద్‌రూరల్): షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఓ పెంకుటిల్లు దగ్ధమైంది. మండలంలోని కేశారం గ్రామంలో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. తహసీల్దార్ రమేశ్ కథనం మేరకు.. కేశారంలోని మగ్గిడి సుదర్శన్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంటి నుంచి దట్టమైన పొగ రావడంతో గమనించిన గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. అప్పటికే దుస్తులు, వంట పాత్రలు, నిత్యావసర వస్తువులతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు బూడిదయ్యాయి. ఆర్ఐ శ్రీనివాస్ పంచనామా నిర్వహించి, రూ.50 వేల


కేశారంలో దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ

ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.

మరో ఘటనలో గోదాం..

పెర్కిట్(ఆర్మూర్): గోదాములో షార్ట్ సర్క్యూట్ జరిగి భారీగా ఆస్తి నష్టం జరిగింది. వివరాలు.. వ్యాపారి రవీందర్‌గౌడ్ కిరాణ దుకాణాలకు సరఫరా చేసేందుకు ఐటీసీ కంపెనీకి చెందిన సరుకులతో మామిడిపల్లి నుంచి గోవింద్‌పేట్ వెళ్లే మార్గంలో 16 నెలల క్రితం


గోదాంలో కాలి బూడిదైన వస్తువులు

గోదామును ఏర్పాటు చేశాడు. మంగళవారం వేకువజామున గోదాము నుంచి పొగలు రావడంతో చుట్టు పక్కల వారు ఫైరింజన్‌కు సమాచారమిచ్చారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్రం చేసినప్పటిరీ అప్పటికే సరుకులు బుగ్గయ్యాయి. సుమారు రూ.9 లక్షల నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం | కనిష్ఠం

33.0°/15.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద అర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

కల్యాణ మండపాలు..

కామారెడ్డి

రాజిరెడ్డి గార్డెన్స్	99481 10520
హసన్ ప్యాలెస్	98662 12235
పార్శిరాములు	93973 33405
ఏకే గార్డెన్స్	94400 37868
తాహెర్ గార్డెన్స్	99080 33786
సత్య గార్డెన్	94404 42342
ఎస్ఆర్ గార్డెన్	92916 67033
ఎస్‌బీ గార్డెన్	81258 62229
కామారెడ్డి ఫంక్షన్ హాల్	99497 12315
బాబాగౌడ్	98482 09109
భూపుత్రమ్మ	98497 12455
క్లాసిక్	93978 80575
రేణుకా గార్డెన్స్	98495 97307
మెహెర్‌బాబా	92472 39444
కేవీఎస్	94419 54535
వరలక్ష్మి	93973 33405
లిమ్రా	97047 87333
గెలాక్సీ	96666 17757
ఈఎస్ఆర్	93973 22366
క్లాసిక్ గోల్డెన్	90309 07578
ఎన్ఆర్ ప్యాలెస్	99597 77664
లక్ష్మిదేవి	94485 37232
రాంమందిర్	98483 20311
శ్రీనివాస	94403 14934
ఉర్దూ భవన్	94407 09672
వీఎంఆర్ గార్డెన్స్, వర్ని	9912739377
శశిరేఖ గార్డెన్స్, రుద్రూర్	9908145747
శ్రీ సాయి ఫ్లవర్, రుద్రూర్	9951592654

ఎల్లారెడ్డి

ముత్యపు రాఘవులు పెంటయ్య	94400 10949
బాలాగౌడ్ ఫంక్షన్‌హాల్	94404 42338
వైశ్యభవన్	94400 54096
పాండురంగాలయం	98480 05612
ఉర్దు ఘర్	98484 41718

వంట మనుషులు.. కామారెడ్డి

శ్రీను	90598 23436
రవి	73966 00054
అలీమ్	96180 32786
కూడెల్లి వెంకటేశం	90525 43045
మాచర్ల కిష్టాగౌడ్	91772 37722
ఎం.రామచంద్రం	76740 00669
టి.నర్సింహులు	99895 14267
జి.సిద్ధరాములు	99729 06623
పి. అంజమ్మ	81061 79030
బి.స్వామి	72070 22287
ఎస్.సోమలింగం	93463 76039
ఎం.విజయ	98662 61172

ఎల్లారెడ్డి

ఓర వీరేశం గుప్త	99482 71438
శంకర్	89789 43160
మెహమూద్	99594 69312
సర్దార్	98663 60776
బిల్ల కృష్ణమూర్తి	98487 77448
ప్రిన్స్ కేటరింగ్	96762 77172
వాలి, నందిపేట్	97045 19029
నరేష్, నందిపేట్	98487 58679

టెంట్‌హౌస్

కామారెడ్డి

హిందూస్తాన్	94400 37868
శ్రీ సాయిబాలాజీ	73868 78989
సిటీ టెంట్	99895 26400
గణేశ్ టెంట్	94402 16346
జై సంతోషి	94409 29045
రామలింగేశ్వర	90597 50761
శక్తి	73867 29250
ఫర్జానా	98492 87701

ఎల్లారెడ్డి

ప్రశాంత్ సప్లయింగ్ కంపెనీ	99483 98838
సాయిరాం	94416 08717
సాగర్ టెంట్‌హౌస్	94410 50249
బాలాజి టెంట్‌హౌస్	98662 76563
లక్ష్మి టెంట్‌హౌస్	85008 30766
కింగ్ టెంట్‌హౌస్	99494 27317

ఇందల్వాయి

గౌతమి టెంట్‌హౌస్	90009 87462
లక్ష్మీ నరసింహ	94404 26395

గఫర్ టెంట్‌హౌస్	94404 72867
షేక్ మోయిన్ ఫ్లవర్	94400 64630

బ్యాండ్‌లు

శ్రీ రామా బ్యాండ్	97013 26973
శ్రీకృష్ణ బ్యాండ్	97019 11291

పురోహితులు

కిషన్‌రావ్ జోషి, నవీపేట్	99663 08483
కంసాలి మోహన్ చారి	9491743741

ఎల్లారెడ్డి

కొండంభట్ల రాజేశ్వరశర్మ	94412 03448
రమేశ్ శర్మ	94407 59465
సంగమేశ్వరప్ప	90006 48281
విజయ్‌కుమార్	81062 74430
జోషి శ్రీధర్‌శర్మ	94407 60619
ప్రణయకుమారశర్మ	94401 02426
శ్రీనివాస్ శర్మ	99126 92254
జోషి ప్రవీణ్‌కుమార్ శర్మ	96407 36929
నరసింహశర్మ	93932 57957
నారాయణరావు	94923 53561

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా- హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు


అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522





భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

కామారెడ్డి :	94402 16130,
95539 55625,	భిక్కనూరు :
కామారెడ్డి అర్బన్ :	97053 46558,
9397322008,	దోమకొండ :
కామారెడ్డి క్రైం :	97053 46559,
9494260200	మాచారెడ్డి :
కామారెడ్డి రూరల్ :	97053 46555

సాక్షి కామారెడ్డి

మన కామారెడ్డి

బుధవారం | జనవరి | 3 | 2018



నేడు సాందీపనిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

కామారెడ్డిటౌన్: జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో బీఏ, బీఎస్సీ, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రముఖ కంపనీ ఏలికో హెల్త్‌కేర్ సర్వీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ బాలాజీ రావు మంగళవారం తెలిపారు. వివరాలకు 70329 98309, 98663 34378 నంబర్లపై సంప్రదించాలన్నారు.

సాయి నామస్మరణతో సమస్యల పరిష్కారం



ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

భిక్కనూరు: సాయి నామస్మరణతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జంగంపల్లి ద్వారకామయి సాయినాథ ఆలయ పూజారి నాగరాజు అన్నారు. మంగళవారం భిక్కనూరులో సాయి సత్సంగ్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సాయిసత్సంగ్ ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీనివాస్, రవీందర్, సిద్దగిరి, సామల,భరత్‌కుమార్, పాల్గొన్నారు.

విద్యారంగంపై నిర్లక్ష్యం వీడాలి

దోమకొండ: విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఎఐఎఫ్‌డీఎస్ జిల్లా అధ్యక్షుడు జబ్బార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఎఐఎఫ్‌డీఎస్ మండల సభలో ఆయన మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు సురేస్ నాయక్, కార్యదర్శులు కోటి, సంతోశ్, శ్రీకాంత్, ప్రసాద్, అశోక్, నవీన్, గోపి ఉన్నారు.

రైతు బాంధవుడు సీఎం

ప్రభుత్వ విప్ గోవర్ధన్



కామారెడ్డిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గోవర్ధన్

సాక్షి, కామారెడ్డి: దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచితంగా కరెంటు ఇచ్చి రైతు బాంధవుడయ్యారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. మంగళవారం కామారెడ్డిలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిషన్ కాకతీయ 4వ దశ కింద రూ.4.22 కోట్లు..

కామారెడ్డి నియోజకవర్గంలో నాలుగో విడత మిషన్ కాకతీయ కింద 16 చెరువుల పనులు చేపట్టడానికి రూ.4.22 కోట్లు మంజూరు చేసినట్టు గోవర్దన్ తెలిపారు. భిక్కనూరులోని కంచర్లలో కోమటి కుంటకు రూ.33.30 లక్షలు, ఇసన్నపల్లి ద్యామరాజు కుంటకు రూ.25.35 లక్షలు, భిక్కనూరులోని అడిగివాడి కుంటకు రూ.21.70 లక్షలు, జనగామ కుంటకు రూ.15.20 లక్షలు, కుర్లవాని కుంటకు రూ.23.78 లక్షలు, జంగంపల్లిలోని సిబ్బికుంటకు రూ.18.01 లక్షలు, బస్వాపూర్‌లోని మన్నెవానికుంటకు రూ.21.53 లక్షలు, మాచారెడ్డి మండలంలోని భవానీపేటలో కిష్టంపల్లికుంటకు రూ.34.25 లక్షలు, గన్‌పూర్(ఎం)లోని కన్నయ్యకుంటకు రూ.31.61 లక్షలు, కొండయ్యకుంటకు రూ.23.10 లక్షలు, పల్వంచలోని తోటవానికుంటకు రూ.25.65 లక్షలు, ఎల్పుగొండలోని గుంటవానికుంటకు రూ.28.30 లక్షలు, మొర్రల్లకుంటకు రూ.34.32 లక్షలు, బీబీపేట మండలంలోని ఇస్సానగర్ అల్లమోనికుంటకు రూ.24.72 లక్షలు, రాజంపేట మండలంలోని పొందుర్తిలో దోసకుంటకు రూ.18.70 లక్షలు, రాజంపేటలోని దుర్గమ్మకుంటకు రూ.22.70 లక్షలు మంజూరు చేసినట్టు ప్రభుత్వ విప్ వివరించారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ ద్వారా రూ.11.35 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, ఆత్మ చైర్మన్ బల్వంతరావ్, పంచముఖి ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కామారెడ్డి పట్టణ, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీలకు శుభాకాంక్షలు

రాజంపేట/కామారెడ్డి క్రైం: కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ సత్తయ్యలకు పలువురు మంగళవారం కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిలో రాజంపేట మండల ఎంపీటీసీ సభ్యుడు రవికుమార్, ఉపసర్పంచ్ నాగరాజు, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.పద్మ, సహాయ అధికారి పి.వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప మెట్లపూజ

భిక్కనూరు: మండలకేంద్రంలోని హరిహరసుత అయ్యప్ప ఆలయంలో మెట్లపూజను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ఉన్న 18 మెట్లకు శాస్త్రోక్తంగా అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నిజామాబాద్‌నాగారం: సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు బండి అభిలాష్ డిమాండ్ చేశారు. నగరంలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు.

తప్పని ఎదురుచూపులు

- అమలుకాని హెచ్‌ఆర్ పాలసీ
- కరువైన ఉద్యోగభద్రత
- నిరుత్సాహంలో 'టీ సెర్ప్' ఉద్యోగులు

సిరికొండ(నిజామాబాద్ రూరల్):

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మండల, జిల్లా సమాఖ్యల్లో పని చేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లకు హెచ్‌ఆర్ పాలసీ కోసం ఏళ్లుగా ఎదురు చూపులు తప్పడం లేదు. మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న తమకు ఉద్యోగభద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండాపోయిందంటున్నారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు ఏళ్ల తరబడి డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

ఉద్యోగ భద్రత కోసం ఎన్ని సార్లు సమ్మె చేసినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటి వరకు మూడు సార్లు సమ్మె చేసినా ప్రభుత్వం మాత్రం వారి పట్ల కరుణ చూపడం లేదు. మండల, జిల్లా సమాఖ్యలో గత 17 ఏళ్లుగా పని చేస్తున్న వీరికి ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా వేతనాలు చెల్లిస్తున్నారు. మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన వంటి బృహత్తర పథకాల్లో పాలుపంచుకుంటున్న సిబ్బంది జీవితాల్లో మాత్రం వెలుగులు నిండటం లేదు.

ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 42 రోజుల పాటు సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల విద్యార్హత ధృవపత్రాలను పరిశీలించాలని (261/హెచ్‌ఆర్/సెర్ప్/2013) జీవో జారీ చేసింది. అంతలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో ధృవపత్రాల పశిరిశీలన జరిగినప్పటికీ హెచ్‌ఆర్ పాలసీ అమలుకు నోచుకోలేదు. మహిళా ఉద్యోగులు ప్రసూతి సెలవులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది ఆగస్టులో 30 రోజుల పాటు, నవంబర్ 13 నుంచి డిసెంబర్ 4 వరకు 22 రోజుల పాటు మళ్లీ సమ్మె చేశారు. ఆమరణ నిరాహర దీక్షలతో పాటు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇల్లు, సెర్ప్ కార్యాలయాలను వారు ముట్టడించారు. 10 రోజుల్లో డిమాండ్లను నెరవేరుస్తామని మంత్రి హామీ ఇచ్చి ఇరవై రోజులవుతున్నా హామీ మాత్రం నెరవేరడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. సమాన పనికి సమాన వేతనంతో పాటు హెల్త్ కార్డుల జారీ, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇతర అన్ని రకాల పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 66 మంది, కామారెడ్డి జిల్లాలో 51 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు.


నిరాహార దీక్ష చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు (ఫైల్)


మంత్రి జూపల్లితో ఉద్యోగుల వాగ్వాదం (ఫైల్)

డిమాండ్లను నెరవేర్చాలి



మండల, జిల్లా స్థాయి సమాఖ్యల్లో గత 17 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నాం. మా పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం తగదు. పగలనక, రాత్రనక పని చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదు. మంత్రి జూపల్లి 10 రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికి 20 రోజులైనా ఎలాంటి స్పందన లేదు.

– మేల నాగరాజుగౌడ్, రాష్ట్ర సంఘం అధ్యక్షుడు

హెచ్‌ఆర్ పాలసీ తేవాలి



మండల, జిల్లా స్థాయిలో పని చేస్తూ ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నాం. మహిళా సాధికారతకు, సంఘాల అభ్యున్నతికి 17 ఏళ్లుగా పాటు పడుతున్నాం. కానీ మా బతుకులు మాత్రం బాగుపడటం లేదు. మహిళలకు వేతనంతో కూడి ప్రసూతి సెలవులను ఇవ్వాలి. వెంటనే హెచ్‌ఆర్ పాలసీని అమలుతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలి.

– శేషమ్మ జిల్లా కమిటీ కోశాధికారి

భారత దర్శన్ యాత్రకు గురుకుల విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే భారతదర్శన్ యాత్రకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రాంతీయ సమన్వయకర్త సింధు తెలిపారు. భారతదర్శన్ యాత్రకు ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను మంగళవారం ఆమె ప్రత్యేకంగా అభినందించారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న నాలుగో విడత భారతదర్శన్ యాత్రలో భాగంగా ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం ఊటీకి 34 మంది విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులు వెళ్లనున్నారని చెప్పారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చొరవతో విద్యార్థులు వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ యాత్రకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారిని నాలుగు బృందాలుగా విభజించి 4వ బృందంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకులుగా ఎన్నిక..

నూతన విద్యా పాలసీ–2016లో భాగంగా రాష్ట్ర స్థాయి అధ్యాపకులుగా ఆరుగురు ఎంపికయ్యారని సింధు తెలిపారు. తాడ్కోల్ ప్రిన్సిపల్ వి.శోభారాణి, భిక్కనూరు ప్రిన్సిపల్ సీహెచ్ నర్సింహరెడ్డి, సుద్దపల్లి పీడీ పి.నీరజ, ఎక్లారా పీడీ బీఆర్ నర్సింగ్‌రావు, పీజీటీ నూరున్నీసా బేగం, సుద్దపల్లి సీఆర్‌టీ ఎస్.లత ఎంపికైన వారిలో ఉన్నారు. రీజినల్ అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, భిక్కనూర్ ప్రిన్సిపల్ నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు మంగళవారం ఖమ్మంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాత పది జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌పాస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి లీగ్ మ్యాచ్‌లో నిజామాబాద్ జట్టు వరంగల్ జట్టు చేతిలో పరాజయం పాలైంది.

– ఖమ్మం స్పోర్ట్స్



మార్చ్‌పాస్ట్ చేస్తున్న నిజామాబాద్ జట్టు క్రీడాకారులు

బీఎస్‌ఎన్‌ఎల్ మెగా మేళా ప్రారంభం

నిజామాబాద్ సిటీ(నిజామాబాద్ అర్బన్): బీఎస్‌ఎన్‌ఎల్ ఐదు రోజుల మెగామేళా మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జగ్‌రాం జిల్లా కేంద్రంలోని ప్రధాన కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో మేళాను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మేళాలతో పాటు వినియోగదారుల సౌకర్యార్థం రోడ్ షోలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో రిటైల్ ఔట్‌లెట్, రోడ్‌షోలలో ఉచితంగా 3జీ స్మార్ట్ సిమ్‌లను అందిస్తున్నామని చెప్పారు. అలాగే, ల్యాండ్‌లైన్ కనెక్షన్లు, రీ కనెక్షన్లు, బ్రాండ్‌బాండ్ కనెక్షన్లు, ఎఫ్‌టీటీ హచ్ కనెక్షన్లు పొందే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు.

భూగర్భ జలాల శిక్షణకు నాగిరెడ్డిపేట సర్పంచ్



నాగిరెడ్డిపేట: భూగర్భ జలాల శిక్షణ కోసం నాగిరెడ్డిపేట సర్పంచ్ విఠల్‌రెడ్డి ఎంపికయ్యారు. భూగర్భ జలాలపై హైదరాబాద్‌లోని అపాడ్‌లో బుధవారం నుంచి సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు సర్పంచ్‌లను మాత్రమే అధికారులు ఎంపిక చేయగా, అందులో నాగిరెడ్డిపేట సర్పంచ్ విఠల్‌రెడ్డి ఒకరు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయిస్తానని ఆయన తెలిపారు.

టెండర్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): జిల్లాలోని 9 ఆదర్శ పాఠశాలల్లో ఒకేషనల్ ఎడ్యుకేషన్ ల్యాబ్‌లను ప్రారంభించడానికి కావాల్సిన పరికరాల (ట్రేడ్ల వారీగా) టెండర్ల గడువు తేదీని ఈ నెల 9వ తేదీ వరకు పొడగించినట్లు డీఈవో రాజేశ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెండర్లకు డిసెంబర్ 28తోనే గడువు ముగిసిందని, ఇన్‌చార్జి కలెక్టర్ అనుమతితో గడువు తేదీని జనవరి 9 వరకు పెంచామని పేర్కొన్నారు. టెండర్లను గడువులోపు డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

డీపీఆర్వో ఫైళ్ల సీజ్.. కలెక్టరేట్ అధికారుల విచారణ

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): జిల్లా పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) మహ్మద్ మూర్తుజాపై ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి సీరియస్ అయ్యారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీ, బస్‌పాస్‌ల రెన్యూవల్‌కు సంబంధించినవే కాకుండా ఇతర విషయాలపై జర్నలిస్టు సంఘాలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణల మేరకు ఆయనపై విచారణకు మంగళవారం ఆదేశించారు. కార్యాలయానికి సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను సీజ్ చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీపీఆర్వో కార్యాలయం నుంచి ఫైళ్లను తెప్పించుకున్న కలెక్టరేట్ అధికారులు పరిశీలిస్తున్నారు. విచారణ ఆధారంగా డీడీపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.


ఇంటి దుప్పట్లే దిక్కు..

- అభాసుపాలవుతున్న బెడ్ షీట్ల పంపిణీ
- ఏరియా ఆస్పత్రిలో నామమాత్రంగా అమలు
- ఇబ్బంది పడుతున్న రోగులు
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు

కామారెడ్డిటౌన్:

ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఇన్‌ఫెక్షన్ సోకకుండా, బెడ్‌లు శుభ్రంగా ఉండాలని, ఆస్పత్రులకు వచ్చే బంధువులకు ఎలాంటి ఇన్‌ఫెక్షన్లు సోకకుండా ఉండేదుంకు ప్రభుత్వం సర్కారు ఆస్పత్రుల్లో బెడ్‌షీట్ల పథకం గతేడాది జూన్‌లో అమలు చేసింది. నిత్యం బెడ్స్‌పై రెండు రకాల రంగుల బెడ్‌షీట్లను బెడ్స్‌లకు సరిపడా పంపిణీ చేశారు. మొదట్లో మంచాలపై ప్రతీ రోజు రంగుల బెడ్‌షీట్లను మార్చుతూ వచ్చినా..తర్వాత నెమ్మదిక షరా మామూలే అన్నట్లుగా వ్యవహరిస్తువస్తున్నారు. దీంతో ఈ పథకం అభాసుపాలవుతోంది.





ఏరియా ఆస్పత్రిలో రోగులు తెచ్చుకున్న దుప్పట్లను మంచాలపై వేసుకున్న దృశ్యాలు, రోజూ వేసే బెడ్‌షీట్ల వివరాలు

400ల బెడ్‌షీట్ల మంజూరు..

కామారెడ్డి ఏరియాలో ఉన్న 100పడకల ఆస్పత్రి. నిత్యం మహిళా, పురుష, ఆరోగ్యశ్రీ, ఐసోలేషన్, ఐసీయూ వార్డులో ఉన్న 100 బెడ్స్‌లో రోగులు చికిత్సలు పొందుతుంటారు. ఈ బెడ్స్‌పై పింక్, వైట్ రంగుల బెడ్ షీట్లను 400 వరకు ప్రభుత్వం మంజూరు చేసింది. సోమవారం, బుధవారం, శుక్రవారం రోజుల్లో పింక్ కలర్ బెడ్‌షీట్లు, మంగళవారం, గురువారం, శని, ఆదివారాల్లో తెలుపు రంగు బెడ్‌షీట్లను మంచాలపై ఉన్న పరుపులపై వేయాల్సి ఉంటుంది.

రక్తం మరకలు అంటుతాయని..

ఆపరేషన్లు అయిన తర్వాత మొదటి రోజు రోగికి రంగు దుప్పట్లు అసలు వేయకుండా మరుసటి రోజు నుంచి వేస్తున్నారు. దీంతో రోగులు ఇంటి నుంచి తెచ్చుకుంటున్న రగ్గులు, దుప్పట్లను మంచాలపై వేసుకుంటున్న రోగులు చెబుతున్నారు. ఇదేంటిని అక్కడి సిబ్బందిని 'సాక్షి' ప్రశ్నిస్తే అపరేషన్ జరిగిన రోజు వేస్తే బెడ్‌షీట్లకు రక్తం మరుకలు అంటుతాయని, పాడవుతున్నాయని, మరుసటి రోజు నుంచి వేస్తున్నామని సమాధానం ఇచ్చారు.

రోగాలు వ్యాపించవా..?

ఆస్పత్రులు శుభ్రంగా ఉండాలని, మంచాలు అందంగా కనబడాలని, ఇన్‌ఫెక్షన్లు సోకకుండా రోగులకు, రోగి వెంట ఉండే బంధువులకు ఎలాంటి హని కలుగకుండా మంచాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలనే ఈ రంగుల బెడ్‌షీట్లను ఆస్పత్రికి పంపిణీ చేశారు. ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో రోగులకు ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి.

బెడ్‌షీట్లు మార్చుతున్నాం



ఆస్పత్రిలో నిత్యం రంగుల బెడ్‌షీట్లను మార్చుతున్నాం. నిర్లక్ష్యం వహిస్తే సంబంధించిన సూపర్‌వైజర్‌లపై చర్యలు తీసుకుంటాం. రెండు రకాల బెడ్‌షీట్లు వాడుతున్నాం.

– డాక్టర్ అజయ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్, కామారెడ్డి

సూపర్‌వైజర్, పేషెంట్ టేక్‌కేర్‌ల నిర్లక్ష్యం..

ఆప్పత్రిలోని 100 పడకలకు 20మంది పేషెంట్ టేక్‌కేర్‌లను, వారిని సూపర్‌వైజింగ్ చేసేందుకు ఐదుగురు సూపర్‌వైజర్‌లను ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలను భర్తీ చేశారు. వీరు రోగుల క్షేమాలను, బెడ్స్ దుప్పట్లు మార్చడం, ఆస్పత్రి సానిటేషన్ తీరుపై విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ సూపర్‌వైజర్‌లు నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని దీంతో ఇబ్బందులు పడుతున్నారని రోగులు వాపోతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు, ఆస్పత్రి వైద్యాధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు ప్రస్తుతం బెడ్‌షీట్ల పథకం అమలుతీరును చూస్తే తెలుస్తోంది.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, జేసీ

బాన్సువాడ: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికు మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆయన నివాస గృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని, అధికారులు సమర్ధవంతంగా వాటిని అమలు చేయాలని మంత్రి పోచారం కలెక్టర్‌కు సూచించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేసీ సత్తయ్య, ఆర్డీఓ రాజేశ్వర్‌రావు, మిషన్ భగీరథ ఈఈ చౌదరీనాయుడు, పీఆర్ ఈఈ తిరుపతయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు ఎజాస్, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మోహన్ నాయక్ ఉన్నారు.

ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

కామారెడ్డి అర్బన్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టీయూ) కామారెడ్డి జిల్లాశాఖ 2018 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను కామారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్ మంగళవారం ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లా ఎస్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శు లు ఎంఏ హాది, ప్రవీణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, ప్రసన్నకుమార్, ఎండీ నబీ, నోడల్ అధికారి మనోహర్, ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌రావు పాల్గొన్నారు.

7న చాకలి పోరు గర్జన



సమావేశంలో మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

బాన్సువాడ: చాకలి కులస్తుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో చాకలి పోరు గర్జన నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రజక ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య తెలిపారు. మంగళవారం బాన్సువాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం నుంచి మహా పాదయాత్రను ప్రారంభించి, 31 జిల్లాల్లో పర్యటించి హైదరాబాద్‌కు చేరుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు, సంజీవు, కిష్టయ్య, సాయిలు, మొగులయ్య, కృష్ణ, హన్మాండ్లు, పర్వయ్య, మారుతి పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

గాంధారి: మండల సమాఖ్య సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీ నిధి రుణాలను సకాలంలో చెల్లించాలని డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాంధారిలోని స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఐకేపీ సిబ్బందితో మాట్లాడారు. స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలను ఈనెల 15 వరకు వసూలు చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో సాయాగౌడ్, డీపీఎం సుధాకర్, రమేశ్‌బాబు, ఏపీఎంలు గంగరాజు, రాజిరెడ్డి, ఏపీవో నరేందర్, సీసీ పాల్గొన్నారు.

విద్యార్థులు దరఖాస్తులను సమర్పించాలి

కామారెడ్డి క్రైం: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, జూనియర్, డిగ్రీ, పీజీ, బీఈడీ కళాశాలలకు సంబంధించిన బీసీ, ఈబీసీ విద్యార్థుల దరఖాస్తు ఫారాలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులు సమర్పించలేదని బీసీ వెల్ఫేర్ అధికారి దేవీదాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించి విద్యార్థుల దరఖాస్తుల ఫారాలను ఈనెల 7వతేదీలోగా సమర్పించాలని సూచించారు. అంతేకాకుండా 2016-17 సంవత్సరానికి సంబంధించిన బీసీ, ఈబీసీ విద్యార్థులకు మంజూరు చేసిన రీయింబర్స్‌మెంట్ యూటిలైజేషన్ సర్టిఫికెట్‌ను కార్యాలయంలో ఈనెల 7వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలన్నారు. గడువు తదుపరి వచ్చే దరఖాస్తులు తీసుకోమన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కామారెడ్డి క్రైం: కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ జిల్లా ప్రతినిధులు కోరారు. హైదరాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ప్రగతిపథంలో ఇంటర్ ప్రభుత్వ విద్య సదస్సుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సదస్సుకు కామారెడ్డి జిల్లా నుంచి కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ ఆధ్వర్యంలో వెళ్లినట్లు జేఏసీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకన్న తెలిపారు. కాంట్రాక్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరామన్నారు. వెళ్లినవారిలో సంఘం ప్రతినిధులు సుదర్శన్, సురేష్, ఉస్మాన్ ఉన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వెంకన్న

జాతీయ బాలల సైన్స్ పోటీలో విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డిటౌన్/దోమకొండ: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారీపేట జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి మహేందర్‌రెడ్డి బృందం ప్రతిభ చాటారు. జాతీయ స్థాయిలో వచ్చిన 800ల ప్రాజెక్ట్‌లో వీరు ప్రదర్శించిన మాడిఫైడ్ బ్యాలెన్స్‌డ్ షీప్ ఫీడ్ అనే ప్రాజెక్ట్‌కు టాప్ 20లో నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యనారాయణతో పాటు డీఈవో మధన్‌మోహన్, దోమకొండ ఎంఈవో భూపాల్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం రమణారెడ్డి తదితరులున్నారు.

అట్రాసిటీ కేసు విచారణ



కేసును విచారణ చేస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్

నాగిరెడ్డిపేట: స్థానిక తహసీల్దార్ మంత్రూనాయక్ ఇటీవల చేసిన ఫిర్యాదుమేరకు నమోదైన అట్రాసిటీ కేసును మంగళవారం ఎల్లారెడ్డి డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్ నాగిరెడ్డిపేట తహసీల్ కార్యాలయంలో విచారణ చేశారు. గత నెల 29న తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు మండలానికి చెందిన ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీంతో ఎల్లారెడ్డి డీఎస్పీ ఆర్డీవో దేవేందర్‌రెడ్డి సమక్షంలో కేసును విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన రోజు అక్కడున్నవారి స్టేట్‌మెంట్‌ను ఆయన రికార్డు చేశారు. దీంతోపాటు తహసీల్దార్‌తో ఆయన మాట్లాడారు. డీఎస్పీ వెంట ఎల్లారెడ్డి సీఐ సుధాకర్, నాగిరెడ్డిపేట ఎస్సై శేఖర్ ఉన్నారు.


సంప్రదాయం పొలంలో ఎడ్లతో గొర్రు కొడుతున్న రైతు

కాలానుగుణంగా పంటల సాగు విధానంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని రైతులు ఆధునిక యంత్రాల సహాయంతో పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కూలీల కొరత నెలకొనడం, యంత్రాల ద్వారా కొంత ఖర్చు తక్కువ అవుతుండడం, అలాగే పని కూడా వేగంగా అవుతుండడంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. దుక్కి దున్నే నుంచి మొదలుపెడితే పంటను కోసి, మార్కెట్‌కు తరలించే వరకు అధికంగా యంత్రాలనే ఉపయోగిస్తున్నారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్


సంప్రదాయం

పొలంలో నాట్లు వేస్తున్న కూలీలు


ఆధునికం ట్రాక్టర్‌తో..

ఎవుసంలో ఎంత మార్పో..!


యంత్రంతో.. ఆధునికం


సంప్రదాయం చేతిపంపుతో పిచికారీ చేస్తున్న రైతు


స్ప్రేయర్‌తో.. ఆధునికం


వరికోత యంత్రంతో.. ఆధునికం


సంప్రదాయం

వరి మోపులను కొడుతూ వడ్లను తీస్తున్న రైతులు

‘భగీరథ’ పనులు ఇంకెన్నాళ్లు..!

- పచ్చని పంటలను తవ్వేసిన వైనం
- ఏడాదిన్నర అయినా పూర్తికాని పనులు
- రైతులకు పరిహారమూ అందలేదు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతులు


ముప్కాల్ మండలం వెంచిర్యాల్ శివారులో జొన్న పంటలో తవ్విన గుంత

బాల్కొండ:

ఇంటింటికీ నల్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ పనులు ఇంకెన్నాళ్లు నిర్వహిస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా పనులు కొనసాగుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మ్యాన్‌హోల్ నిర్మాణాల కోసం పొలాల మధ్య అక్కడక్కడా పెద్దపెద్ద గుంతలు తవ్వారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన ఇంటెక్ వెల్ నుంచి జగిత్యాల్, కరీంనగర్ జిల్లాలకు నీటిని సరఫరా చేసేందుకు ముప్కాల్ మండల పరిధిలోని పెద్దవాగు రోడ్డు పక్కన గల పంట భూముల నుంచి పైపులైన్ పనులు గతేడాది సెప్టెంబర్‌లో ప్రారంభించారు. ముందుగా సోయా, మొక్క జొన్న పంటలు చేతికొచ్చి తర్వాత ఖాళీగా ఉన్న పంట భూముల్లోనే పైపులైన్ వేస్తామని కాంట్రాక్టర్ పనులు ప్రారంభించే సమయంలో చెప్పడంతో రైతులు సమ్మతించారు. కానీ పంటలను తవ్వేసి పనులు చేపట్టారు. నష్టపోయిన పంటకు పరిహారం అందిస్తామని చెప్పి ఏడాదిన్నర గడుస్తున్నా నేటికీ అందించలేదు. ప్రస్తుతం పంటలను తవ్వేస్తూ మ్యాన్‌హోల్ చాంబర్ల పనులు చేపడుతున్నారు. అంతే కాకుండా పంట భూముల్లో పంటలు సాగు చేసుకునే వీలు లేకుండా మట్టి కుప్పలను అలానే వదిలేశారు. దీంతో రైతులు మరో రెండు పంటలు కూడా వేసుకోలేకపోయారు. ప్రారంభ సమయంలో పంట తీసుకున్న తరువాత పైపులైన్ వేయాలని ఎంత మొత్తుకుంటున్నా వినిపించు కోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ ఏడాదిన్నర కాలంగా పనులు సాగిస్తూ పంట సాగుకు ఆటంకం కలిగే విధంగా పనులు చేపడుతున్నారని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేయించాలని, పరిహారం ఇప్పించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

రోడ్డుకు తిప్పలే..

పెద్ద వాగు రోడ్డు పక్కన గతంలోనే జలాల్‌పూర్ ఎత్తిపోతల పథకం నుంచి నీటి సరఫరా కోసం పైపులైన్ వేశారు. ప్రస్తుతం ఏడాదిన్నర కాలంగా ప్రస్తుతం మిషన్ భగీరథ పనులు చేపడుతున్నారు. దీంతో రోడ్డు పూర్తిగా గుంతల మయమైంది. పైపులైన్ క్రాసింగ్‌లు చేయడంతో పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాది కాలంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అంతే కాకుండా రోడ్డు వెడల్పు పనులు కూడా ముందుకు సాగడం లేదు. రెండున్నరేళ్ల క్రితం రూ. 10 కోట్ల నిధులతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేపట్టారు. కానీ మిషన్ భగీరథ పైపులైన్ పనులు కొనసాగుతుండడంతో రోడ్డు వెడల్పు పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా మిషన్ భగీరథ పైపులైన్ పైపులు వేగవంతం చేస్తే రోడ్డు పనులకు మోక్షం కలుగుతుందని ప్రయాణికులు కోరుతున్నారు.


కొత్తపల్లి శివారులో పసుపు పంటలో తవ్విన గుంత

మరోలైన్ కోసం తవ్వకాలు

ఇది వరకే కరీంనగర్, జగిత్యాల్ జిల్లాల కోసం ఓ వైపు, బాల్కొండ నియోజక వర్గం కోసం ఓ వైపు తవ్వకాలు చేపట్టారు. పనులను అసంపూర్తిగా వదిలేశారు. మళ్లీ ఇప్పుడు పెద్దవాగు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న గ్రామాల కోసం మరో పైపులైన్ తవ్వకాలు చేపడుతున్నారు. ఉన్న పైపులైన్ తవ్వకాలనే పూర్తి చేయకుండా గుంతలు అలానే వదిలేశారు. కానీ మళ్లీ ఇంకో కొత్తలైన్ వేయడంతో రైతుల్లో ఆందోళన తీవ్రమవుతోంది. పనులు ఎన్నాళ్లు సాగదీస్తారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెల రోజులు ఆగలేదు



నెల రోజులు అయితే పసుపు పంట చేతికందుతుంది. పసుపు పంట తీసిన తరువాత పైపులైన్ వేయాలని అప్పుడు వేడుకున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు ఏడాదిన్నరవుతున్న పనులు పూర్తి చేయడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

– నర్సయ్య, రైతు, నాగంపేట్

పనులు ఆలస్యంగా చేస్తున్నారు..



పనులు ఆలస్యంగా చేపడుతున్నారు. సాగు చేసిన పంటల మధ్యలో పెద్ద పెద్ద గుంతలు మ్యాన్‌హోల్‌ల కోసం తవ్వి వదిలేస్తున్నారు. దీంతో పంటల సాగుకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తయ్యేలా చూడాలి.

– మోహన్, రైతు, నాగంపేట్

ఇక్కడే వ్యాపారం బాగుంది

అప్పులు చేసి విదేశాలకు వెళ్లడం కంటే ఉన్న ఊర్లోనే స్వయంగా ఉపాధిని ఏర్పాటు చేసుకుని డబ్బును సంపాదించడంలో చాలా ఆనందం ఉంటుంది. ఇంతటి ఆనందం విదేశాల్లో దొరకదు. సూపర్‌మార్కెట్ పెట్టుకున్నాను. గిరాకీ బాగానే ఉంటుంది.

–అశోక్‌గౌడ్, సూపర్‌మార్కెట్ నిర్వాహకుడు



స్వయం ఉపాధితోనే ఆనందం

గత 12 ఏళ్లుగా ప్యాసింజర్ ఆటోను నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాను. సొంతంగా పని చేయడంలో ఉన్న ఆనందం ఇతరుల వద్ద చేయడంలో ఉండదు. ఆటోను నడుపుతూ ఉపాధి పొందుతున్నాను. పనిమీద పట్టుదల అనేది ఉంటే అన్నింటిని జయించవచ్చు.

–తోకల ప్రసాద్, ఆటో యజమాని





పార్ట్‌టైమ్ జాబ్‌లా ఉంది

ఉదయం లేవడం.. మధ్యాహ్నం వరకు ఈ టిఫిన్ సెంటర్ నాకు పార్ట్‌టైమ్ జాబ్‌లా ఉంది. నేను ఉపాధి పొందడమే కాకుండా నాతోటి ముగ్గురికి ఉపాధి లభిస్తోంది. చాలా ఆనందంగా ఉంది. మా లాంటి యువకులకు ప్రభుత్వం ఇంకా ప్రోత్సాహం అందిస్తే మరింత ముందుకు పోవడానికి ఆస్కారం ఉంటుంది.

–ఎం. ప్రవీణ్, టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు





విదేశాలకు వెళ్లి నష్టపోయా

పదో తరగతి పూర్తిగా కాగానే బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లాను. అక్కడ పని నచ్చకపోవడంతో మూడేళ్లలో మళ్లీ ఇంటికి వచ్చాను. అనాధిగా చేస్తున్న వృత్తే చివరికి జీవనాధారం అయింది. ప్రస్తుతం ఉన్న ఊర్లోనే చికెన్ సెంటర్ పెట్టుకున్నాను. వ్యాపారం బాగుంది.

–కె.హుస్సేన్, చికెన్ సెంటర్ నిర్వాహకుడు

సొంత కాళ్లపై..

- 'స్వయం' ఉపాధి పొందుతున్న యువత
- సొంత ఊళ్లోనే వివిధ వృత్తుల్లో రాణింపు
- ఆదర్శంగా నిలుస్తున్న వైనం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు నేటి యువకులు. సొంత కాళ్లపై నిలబడాలనే తపనతో సొంత వ్యాపారాలు ప్రారంభించుకుని ముందుకుసాగుతున్నారు. ఆర్థికంగా బ్యాంక్‌లు సహకరించకపోయినప్పటికీ స్నేహితుల ఆర్థిక సహాయ సహకారాలతో చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదుగుతున్నారు. బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లి అప్పులు పాలై తిరిగిన వచ్చిన వారు కొందరు, ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు లభించక మరికొందరు, పదోతరగతితో చదువును ఆపేసిన వారు ఇంకొందరు.. ఇలా కారణం ఏదైనా ఉన్న ఊళ్లోనే స్వయం ఉపాధి పొందాలని భావించి స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో వృత్తిని ఎంచుకుని ఉపాధి పొందుతున్నారు. తల్లిదండ్రులను వదిలి ఎక్కడికో వెళ్లి ఉపాధి వెత్తుకోవడం కన్నా సొంత ఊళ్లోనే ఏదో ఒక వ్యాపారం చేసుకోవాలని భావించి బిజినెస్‌లు ప్రారంభించారు. వచ్చిన సంపాదనతో సంతృప్తి పొందుతున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. కిరాణా దుకాణాలు, సూపర్‌మార్కెట్, ఫెస్టిసైడ్ దుకాణాలు, బేకరీ, హోటల్స్, టిఫిన్ సెంటర్, ఆటోలు నడపుతూ తమదైన శైలీలో ముందుకు వెళ్తున్నారు. ఇలా స్వయం ఉపాధి పొందుతూ ఇతర యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

బీటెక్ చదివాను

నేను రెండేళ్ల క్రితం బీటెక్ పూర్తి చేశాను. చదువు కోసం రూ. లక్షలు ఖర్చయ్యాయి. ఉద్యోగం కోసం తిరిగి తిరిగి విసుగొచ్చింది. దీంతో స్వయంఉపాధి పొందాలనుకుని బేకరీని ప్రారంభించాను. బాగానే నడుస్తోంది. వచ్చిన డబ్బులతో సంతృప్తిగా జీవనం సాగిస్తున్నాను.

–కేబీ.అరవింద్, బేకరీ నిర్వాహకుడు



చేతిలో డబ్బు కనిపిస్తోంది

ఉన్న ఊరిలోనే ఏదో ఒక చిన్న వ్యాపారం పెట్టుకొని జీవనాన్ని సాగించాలనే సంకల్పంతో ఈ టిఫిన్ సెంటర్‌ను పెట్టుకున్నాను. పదో తరగతితో చదువు ఆపేశాను. టిఫిన్ సెంటర్ ప్రారంభించాను. గిరాకీ బాగానే ఉంటుంది. చేతిలో రోజు డబ్బు కనిపించడం వల్ల చాలా ఆనందంగా అనిపిస్తుంది.

–జగ్గ శివకుమార్, టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు





ఉన్న ఊర్లోనే ఉపాధి

సొంతూర్‌లోనే ఉపాధి పొందాలనే ఉద్దేశంతో చిన్నప్పటి నుంచే మోటార్ వైండింగ్ వర్క్స్‌పై దృష్టి పెట్టాను. దానిలో ప్రావీణ్యాన్ని సంపాదించాను. సొంతూర్‌లోనే వైండింగ్ షాప్ పెట్టుకుని జీవనాన్ని సాగిస్తున్నాను.

–బిట్ల నిలేశ్, మోటార్ వైండిగ్ షాప్ నిర్వాహకుడు

స్నేహితుల సహకారంతో..

చిన్న వయస్సులోనే తండ్రి చనిపోయాడు. బతుకుదెరువు కోసం ఎనిమిదేళ్ల పాటు విదేశాల్లో ఉన్నాను. పనులు సక్రమంగా దొరక్కపోవడంతో తిరిగి స్వదేశానికి వచ్చాను. ఉన్న చోటనే ఎంతో కొంత సంపాదించాలనే ఉద్దేశంతో స్నేహితుల సహకారంతో పెస్టిసైడ్ దుకాణం ప్రారంభించాను.

–ఏనుగు ధర్మారెడ్డి, పెస్టిసైడ్ దుకాణ నిర్వాహకుడు

సంతృప్తిగా ఉంది

18 ఏళ్లుగా హోటల్ వ్యాపారం చేస్తున్నా. స్వయం ఉపాధితో చాలా సంతృప్తిగా ఉంది. విదేశాలకు వెళ్లినా ఉపయోగం లేదు. తిరిగి వచ్చి ఉన్న చోటనే ఏదో కొంత సంపాదించాలనే ఉద్దేశంతో వ్యాపారం చేసుకుంటున్నాను. సొంత ఊళ్లో స్వయం ఉపాధి పొందుతూ ప్రశాంతంగా ఉంటున్నాను.

–దువ్వల మోహన్‌రాజ్, హోటల్ నిర్వాహకుడు



తెగుళ్లు సోకిన పసుపు నుంచి విత్తనం వద్దు

బాల్కొండ: ప్రస్తుతం పసుపు తవ్వకాలు జోరందుకున్నాయి. తవ్వుతున్న పసుపు నుంచే విత్తనం నిల్వ చేస్తారు.



అయితే, దుంపకుళ్లు సోకిన పసుపు పంట నుంచి విత్తన పసుపును వేయవద్దని ఏరువాక రిటైర్డ్ శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి సూచించారు. పసుపు విత్తనం ఎంపిక, నిల్వ గురించి ఆయన రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. జిల్లాలో సుమారు 33 వేల ఎకరాల్లో పసుపు పంట సాగు చేస్తున్నారు. కానీ విత్తన ఎంపిక సరిగా లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తాత, ముత్తాతల నుంచి పసుపు పంటను సాగు చేస్తున్న రైతులు విత్తన పసుపును నిల్వ చేసుకోవడంలో కాని, ఎంపిక చేసుకోవడంలోకి సరైన చర్యలు చేపట్టడం లేదు. ప్రధానంగా పసుపు పంట విత్తనం మార్కెట్‌లో లభించదు. పండించిన పంట నుంచే రైతులు విత్తనం నిల్వ చేసుకోవాలి.

పసుపు పంటకు ప్రధాన తెగుళ్లు దుంపకుళ్లు. ఈ తెగుళ్ల వలన రైతు తీవ్రంగా నష్టపోతాడు. తెగుళ్లు వ్యాపించకుండా ఉండాలంటే విత్తన ఎంపికే ప్రధానం. దుంపకుళ్లు సోకిన పసుపును విత్తనంగా నిల్వ ఉంచుకొంటే, ఆ పంటకు తప్పకుండా దుంపకుళ్లు సోకుతుంది. అందుకే తెగుళ్లు లేని పంటను విత్తనంగా ఎంచుకోవాలి. విత్తనంగా తీసుకున్న పసుపు కొమ్మును లీటర్ నీటికి మైటాలాక్సిల్ లేదా సైమక్సానిల్ 2.5 గ్రాములు, 2 మి.లీ. మలథియాన్, లేదా 1.6 మోనోక్రోటపాస్‌ను కలిపిన ద్రావణాన్ని పట్టించాలి. అరగంట విత్తన పసుపును ఆరబెట్టాలి. ఆనంతరం పసుపు కొమ్మును కుప్పగా వేసుకోవాలి. దీంతో దుంపకుళ్లు తెగుళ్లు కలిగించే శిలీంద్రాలు, దుంప నుంచి రసం పీల్చే పొలుస పురుగులు చనిపోతాయి. దీంతో విత్తనానికి తెగుళ్లు లేకుండా పోతాయి. పసుపు విత్తే ముందు ఎకరానికి మూడు క్వింటాళ్ల వేప పిండి తప్పనిసరిగా వేయాలి. దీంతో పసుపు పంటలో అధిక దిగుబడి సాధించవచ్చు.

పసుపు ఆకును కప్పకూడదు..

విత్తన పసుపు నిల్వ చేసిన కుప్పపై పసుపు ఆకును కప్పడం సరైంది కాదు. పండించిన పసుపు పంట ఆకులపై ఇది వరకే మర్రాకు తెగుళ్లు సోకి ఉంటుంది. దీంతో మర్రాకు సోకిన శిలీంద్రాలు ఆకులపై ఉంటాయి. ఆకును విత్తన కుప్పపై కప్పడం వలన శిలీంద్రాలు విత్తన కొమ్ముకు సోకే ప్రమాదం ఉంది. కావున పసుపు ఆకుకు బదులుగా వేప ఆకు, లేదా మోదుగు ఆకు, టేకు ఆకులను కప్పాలి.

వరిలో సస్యరక్షణ చర్యలు



కొత్తపల్లిలో యూరియా చల్లుతున్న రైతు

బాల్కొండ: ఎస్సారెస్పీ నుంచి కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతుండడంతో వరి నాట్లు జోరందుకున్నాయి. ఈ క్రమంలో వరి నాటిన తరువాత చేపట్టవలిసిన సస్యరక్షణ చర్యల గురించి బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి ఇలా వివరించారు. నాట్లు వేసే కంటే వారం ముందు ఎకరం నారు మడికి కిలో 3జీ గుళికలను చల్లాలి. నాట్లు వేసిన రెండు, మూడు రోజులకు కలుపు నాశన మందులను పిచికారి చేయాలి. 15–20 రోజుల మధ్య కాలంలో వరి పంటకు ఆకు ముడత, మొగిపురుగు, తాటాకు తెగుళ్లు లాంటి చీడలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ఇవి సోకితే పంట దిగుబడి అమాంతం తగ్గుతుంది. కావున వరి పంట వేసిన 20 రోజుల్లో ఎకరానికి ఒక బస్తా యూరియా చల్లాలి. యూరియాతో పాటు పెటిరో గుళికలు 4 కిలోలు లేదా 4జీ గుళికలు 8 కిలోలు లేదా లీటర్ వేప నూనే కలిపి చల్లాలి. దీంతో ప్రధానంగా మొగిపురుగును నివారించవచ్చు. ఆకు ముడత రాకుండ కాపాడుకోవచ్చు. జనవరి మొదటి వారం లోపు నాట్లు పూర్తి చేసుకోవాలి. ఆ తర్వాత నాట్లు వేస్తే దిగుబడి సగాని కంటే తక్కువగా వస్తుంది.

కొత్తిమీర కొనేవారే లేరు!

- పంటను దున్నివేస్తున్న రైతులు
- ఎకరానికి రూ.20 వేల నష్టం



శ్రీరాంపూర్‌లో సాగవుతున్న కొత్తిమీర

బాల్కొండ: అన్ని వంటకాల్లో ఘుమ, ఘుమలాడే కొత్తిమీర పంట రైతు జీవితంలో మాత్రం ఘుమఘుమలు నింపడం లేదు. ప్రస్తుత సీజన్‌లో కొత్తిమీర పంట ధర మరింత పతనంకావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మెండోరా మండలంలోని గ్రామాల్లో సాగుచేసిన కొత్తిమీర పంటలు చేతికొచ్చాక కొనే వారు కరువవడంతో ట్రాక్టర్‌తో దున్నేస్తున్నారు.

ముహుర్తాల సీజన్‌లో..

గత రెండు నెలల క్రితం నుంచి శుభ ముహుర్తాలు ఉండటంతో కొత్తిమీర పంటలకు మంచి డిమాండ్ పెరిగింది. దీంతో కొత్తిమీర పంట ఎకరానికి గుత్తగా వ్యాపారులు లక్ష రూపాయలకు కొనుగోలు చేశారు. నెలరోజుల తరువాత ఎకరానికి 50వేల వరకు తగ్గించారు. ప్రస్తుతం కనీసం ఎకరానికి 20 వేలు ధర అయిన లభిస్తుందని రైతులు ఆశతో ఎదురు చేశారు. కానీ చివరికి ధర మాట దేవుడెరుగు కొనేవారు లేకుండా పోయారు.

శ్రమ ఎక్కువే..

ఎకరం పంటను సాగు చేయుటకు విత్తనాల ఖరీదుతో కలిపి ఎకరానికి రూ.20 వేల రూపాయాల ఖర్చు అవుతుంది. పంట కాల వ్యవధి 45 రోజులు మాత్రమే. రెండుసార్లు కలుపు తీయాలి. తెగుళ్లు సోక కుండా మందులుపిచికారి చేయాలి. అంతే కాకుండ పంటకు నీటి అవసరం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతి రోజు నీటి తడి అందించాల్సి ఉండటంతో శ్రమ అధికమవుతుంది. పంట ఏక కాలంలో చేతికి వచ్చే పంట కాదని దఫాలు వేస్తే ధర కలిసి వస్తుందని రైతులు ఆశతో పంటను చేస్తున్నారు. ఎకరంలో భూమిలో రెండు రోజులకు 10 గుంటల చొప్పున విత్తనాలు వేస్తారు. ప్రస్తుతం కూలీలకు కూడ గిట్టుబాటు కాక , విత్తనాల ఖరీదు దక్కక పోవడంతో రైతులు పంటలను దున్నేస్తున్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో సుమారు 150 ఎకరాల్లో కొత్తిమీర పంటను సాగు చేస్తున్నారు. అందులో 30 శాతం వరకు రైతులు పంటను ముందుగానే విక్రయించారు. ప్రస్తుతం మరో 70 శాతం పంట సాగవుతుంది. అందులో 50 శాతం ప్రస్తుతం చేతికందే దశకు చేరుకుంది. కాని ధర ఘాతం వలన రైతులు పంటను తీసేసి, ఇతర పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. రైతులు వ్యాపారుల చుట్టు తరగ లేక చేతి కొచ్చిన కొత్తిమీర పంటను దున్నేస్తున్నారు. ప్రస్తుత సంవత్సరం భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నప్పటికి జొన్న పంటకు ధర లేక పోవడం వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం సంవత్సరం కొత్తిమీర సాగు విస్తీర్ణం పెరగడం వల్ల దిగుబడి అధికమై కొత్తిమీర కొనే వారే లేకుండ పోతున్నారు. ప్రస్తుత సంవత్సరం అన్ని పంటలు సమృద్ధిగా దిగుబడి వస్తున్నాయి. కాని ధరాఘాతం మాత్రం తప్పడం లేదు.

విత్తనాల ఖరీదు చెల్లించి..

కొత్తిమీర పంటను సాగు చేయుటకు ఎకరానికి రూ.4,500లు విత్తనాల ఖర్చు అవుతుంది. కనీసం విత్తనాల ఖరీదు చెల్లించి తీసుకెళ్లండి అంటూ బతిమాలిన ఎవరు కొనడం లేదు. దీంతో విత్తనాలకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకుండ పోతుందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను తీసి కట్టలు కట్టి వ్యాపారులకు విక్రయించాలంటే కూలీలకు ఖర్చు అధికంగా అవుతుంది. ఎకరం కొత్తిమీరపంటను తీసి కట్టలు కట్టాలంటే కనీసం 15 మంది కూలీలు అవసరం ఏర్పాడుతుంది. ఒక్కరికి రూ.200 చొప్పున చెల్లించాలి. అంటే రూ.3 వేలు తీయుటకే ఖర్చు అవుతుంది. ట్రాన్స్‌పోర్ట్, హమాలీ ఖర్చు కలిపితే ఎకరానికి రూ.5 వేల వరకు ఖర్చు అవుతుంది. దీంతో మార్కెట్‌లో ధర లేక పోవడంతో వాయపారులు కూడ పంట వైపు కన్నెత్తి చూడటం లేదు.

అధిక పెట్టుబడి పెట్టా



కొత్తిమీర పంటను ప్రస్తుతం కొనే వారు లేకుండ పోయారు. దీంతో పంటను దున్నేయుటకే నిర్ణయించుకున్నాను. పాలీ హౌజ్‌లో కొతిమీర సాగు చేయడం వలన అధికంగా పెట్టుబడి అయింది. కాని విత్తనాల ఖరీదు రూ.4 వేలు ఇచ్చి తీసుకెళ్లమంటే కూడ తీసుకెళ్లలేరు.– శ్యాం, రైతు, శ్రీరాంపూర్

అర ఎకరం దున్నేశాను..



అర ఎకరంలో కొత్తిమీర పంటను సాగు చేశాను. కాని వ్యాపారులను కొనండి, కొనండి అని బతిమిలాడిన కొనడం లేదు. చివరికి ఫోన్ స్విచాప్ చేస్తున్నారు. దీంతో చేతికొచ్చిన పంటను దున్నేశాను. రూ.10 వేల రూపాయాల పెట్టుబడి నష్టపోయాను.

– గంగారెడ్డి, రైతు, బుస్సాపూర్

ఎండిన పసుపునే మార్కెట్‌కు తేవాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ దివ్య

నిజామాబాద్ అగ్రికల్చర్(నిజామాబాద్ అర్బన్): రైతులు పసుపు ఉత్పత్తులను బాగా ఆరబెట్టి ఎండిన తర్వాతే మార్కెట్‌కు తీసుకురావాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కలచారి దివ్య సూచించారు. మార్కెట్ యార్డులో మంగళవారం పసుపు వ్యాపారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌కు దాదాపు 3 వేల బస్తాల వరకు కొత్త పసుపు (ప్రతిభ రకం) వస్తుందని, కానీ తేమ శాతం అధికంగా ఉన్న పసుపును తీసుకు వస్తున్నారని పేర్కొన్నారు. దీంతో వ్యాపారులు తక్కువ ధర చెల్లించి పచ్చి పసుపును కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులు తీసుకొచ్చే పచ్చి పసుపును కొనుగోలు చేయవద్దని ఆమె వ్యాపారులను ఆదేశించారు. ఎండిన పసుపును మాత్రమే అమ్మకం కోసం అనుమతిస్తామని స్పష్టం చేశా రు. ప్రతిభ రకం పసుపుతో పాటు గతేడాది పసుపు సైతం ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తుందని తెలిపారు. గతేడాది పసుపునకు రూ.8 వేల వరకు ధర రాగా, ప్రతిభ రకం పసుపునకు రూ.5,500 వరకు వ్యాపారులు ధర కోట్ చేస్తున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన పసుపు తీసుకొస్తే మంచి ధర వచ్చేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా ఎండిన పసుపును మార్కెట్‌కు తీసుకురావడం వల్ల జరిగే మేలును గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ సిబ్బందికి సూచించారు. రైతులు కాడి, గోలను వేరు చేసి ఉడకబెట్టి, బాగా ఎండబెట్టి శుభ్రంగా చేసుకుని మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చి అధిక ధరను పొందాలని ఆమె కోరారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ స్వరూపారాణి, అసిస్టెంట్ సెక్రటరీ నరేందర్, వ్యాపారులు కమల్ కిషోర్, కరిపె సత్యం తదితరులు పాల్గొన్నారు.

‘జింక్’పై జీఎస్టీ పోటు

గతంలో రూ.180.. ఇప్పుడు రూ.295

మోర్తాడ్(బాల్కొండ): ఏకీకృత పన్ను విధానం(జీఎస్టీ) రైతులపై భారం మోపింది. సబ్సిడీపై అందించే జింక్ ధర రెట్టింపయింది. జింక్ లోపం ఉన్న పంట పొలాల్లో నాట్లు వేసే ముందు దుక్కిలో వేస్తారు. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు జింక్ కోసం సహకార సంఘాలను ఆశ్రయిస్తున్నారు. అయితే, జీఎస్టీ పుణ్యామా అని వాటి ధరలు భారీగా పెరిగాయి. గతంలో పది కిలోల సంచి రూ.180 ధర ఉండగా.. జీఎస్టీ పుణ్యమా అని రూ.295కు చేరింది. పది కిలోల జింక్ ఉన్న సంచిపై ఏకంగా రూ.195 భారం పడింది.

వ్యవసాయ శాఖ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జింక్‌ను నిలువ ఉంచి విక్రయించడానికి చర్యలు తీసుకుంది. రబీ సీజను కోసం వరి, ఇతర పంటలను సాగు చేసే రైతులకు జింక్‌ను అందిస్తున్నారు. గతంలో కంటే జింక్ ధర రూ.115 పెరగడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జింక్ లోపం ఉన్న పంట పొలాలలో కచ్చితంగా దుక్కిలో వేయాలి. ఒక్కో సంచిపై ధర భారీగా పెరగడంతో రైతులు తమకు భారం అవుతుందని చెబుతున్నారు. జీఎస్టీ ప్రభావం రైతాంగంపై లేకుండా చూస్తామని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. కానీ ఆ ప్రభావం మాత్రం స్పష్టంగా కనిపిస్తుందని రైతులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జింక్‌పై జీఎస్టీ ప్రభావం లేకుండా చూడాలని కోరుతున్నారు.



పంచ్ పడితే పతకమే!



- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా నిధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



అందని ద్రాక్ష!

ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

> ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.



వెండితెర



ఎంసీఏ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

హలో
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

'ప్రజా సమస్యలపై పోరాడుతాం'



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్‌రావు

బీబీపేట: గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతామని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం బీబీపేటలోని వాణి విద్యాలయం పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదికలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యురాలు సబిత, నాయకులు సిద్దరాంలు తదితరులు ఉన్నారు.

రేషన్‌డీలర్లపై గ్రామస్తుల ఆగ్రహం

భిక్కనూరు: రేషన్‌డీలర్లు బియ్యం తూకంలో మోసాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ గ్రామస్తులు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ తూకాల యంత్రాలు ఉన్నప్పటికీ మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రేషన్‌డీలర్లపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. గ్రామసభలో ఈవో కిషన్‌రావు, విండో చైర్మన్ మద్దూరి నర్సింలు, ఉపసర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దాడి అమానుషం

మాచారెడ్డి: భీమ్ కోరేగావ్ వెళ్తున్న పర్యాటకుల వాహనాలపై ఆరెస్సెస్, భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు దాడి చేయడం అమానుషమని బహుజనసేన, అంబేద్కర యువజన సంఘాల నాయకులు ఖండించారు. ఈ మేరకు మంగళవారం మాచారెడ్డిలో బహుజనసేన జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు దేవసంజీవ్ మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన సేన, అంబేద్కర్ యువజన సంఘం నేతలు సల్ల రాజు, సాడెం నర్సింలు, సురేష్ పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో గ్రామ సభలు

దోమకొండ: మండలకేంద్రంలో మంగళవారం సర్పంచ్ దీకొండ శారద అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి గ్రామంలో చెప్పటాల్సిన అభివృద్ధి పనుల కోసం తీరానాలు చేశారు. బీబీపేట రోడ్డులో నూతనంగా నిర్మించిన డబుల్ రోడ్డు ఇరువైపుల వీధి లైట్‌లను బిగించాలన్నారు. పంచాయతీ ఆదాయ వ్యయాలను పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామస్తులకు చదివి వినిపించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్, ఉప సర్పంచ్ కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీబీపేట: మండలంలోని మంగళవారం యాడారం గ్రామంలో సర్పంచ్ వెంకటేశం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తాగునీరు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, మరుగుదొడ్లు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ రామయ్య, పంచాయతీ సెక్రటరీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. అలాగే బీబీపేట మండలంలోని మంగళవారం తుజాల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ చెల్లపురం వెంకట్‌గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సీసీ రోడ్లు, పారిశుధ్యం, మరుగుదొడ్లు తదితర అంశాల మీద మాట్లాడారు. కార్యక్రమంలో తుజాల్‌పూర్ సర్పంచ్ చెల్లపురం వెంకట్ గౌడ్, ఉప సర్పంచ్ ఆకుల రమేష్, పంచాయతి సెక్రెటరీ ఇంతియాజుద్దిన్, పాల్గొన్నారు.

'24 గంటల కరెంట్ వద్దు'

మాచారెడ్డి: 24 గంటల కరెంట్ వద్దని, 12 గంటలే కావాలని కోరుతూ మాచారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం మాచారెడ్డి మండలకేంద్రంలో జరిగిన గ్రామసభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. 24 గంటల కరెంట్ సరఫరాతో లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. ఫరీదుపేట, పాల్వంచ, భవానీపేట గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానించారు. కార్యక్రమంలో మాచారెడ్డి ఉపసర్పంచ్ అలీఖాన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రైతులు ఉన్నారు.



దోమకొండ: సభలో మాట్లాడుతున్న సర్పంచ్ శారద

గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవాలి

కామారెడ్డి రూరల్: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని ఈవోపీఆర్‌డీ నాగేశ్వర్ సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నమల్లారెడ్డి, నర్సన్నపల్లి, తిమ్మక్‌పల్లి(కె), అడ్లూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కార్యదర్శులు ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామాగౌడ్, ఎల్లయ్య, జగ్గజయశ్రీనివాస్, రాములు, ఉపసర్పంచ్‌లు రమేష్, బాలయ్య, గ్రామ కార్యదర్శులు నవనీత, రవీందర్ రావు, రామక్రిష్ణ, మాధవీలత పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాజంపేట: మండలంలోని కొండాపూర్ గ్రామంలో గొల్లకురుమ యాదవులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములు, గొల్లకుర్మ సంఘం అధ్యక్షులు లచ్చయ్య ఉన్నారు.

దోమకొండ: మండలంలోని అంబారిపేట గ్రామంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామస్తులు పాలభిషేకం చేసారు. సర్పంచ్ గంగవ్వ, ఉప సర్పంచ్ లక్ష్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలీం నాయకులు పాల్గొన్నారు.

డీసీసీబీ క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీపేట: మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం డీసీసీబీ ఉపాధ్యక్షుడు పరికి ప్రేమ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బాల్‌రాజయ్య, ప్రసాద్, హన్మంత్ రెడ్డి, వెంకట్ గౌడ్, గంగాదర్, రాజయ్య, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ

దోమకొండ: మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా భూపాల్‌రెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుత మండల ఎంఈవో పనిచేస్తున్న సంజీవరెడ్డి ఉద్యోగ విరమణ చేయగా ఆయన స్థానంలో భిక్కనూర్ ఎంఈవోగా పనిచేస్తున్న భూపాల్‌రెడ్డికి జిల్లా అధికారులు అదనపు బాధ్యతలను అప్పగించారు.

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలని వినతి

కామారెడ్డి క్రైం: గల్ఫ్ బాధితులను ఆదుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మన్ ఆధ్వర్యంలో గల్ఫ్ బాధితుల సంఘం ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌కు వినతిపత్రం అందజేశారు. గల్ఫ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గల్ఫ్ బాధితుల దుర్భర స్థితిగతులపై గవర్నర్‌కు విన్నవించామన్నారు. కలిసిన వారిలో గల్ఫ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొటపాటి నర్సింహనాయుడు, జిల్లాకు చెందిన బాధితులు ఉన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

కామారెడ్డి అర్బన్: దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.అనిల్‌కుమార్ మంగళవారం తెలిపారు. నివాళి అనంతరం సభ నిర్వహిస్తామన్నారు.

ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ముందు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బాల్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.1600 కోట్లు బకాయిలు ఉన్నాయి ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. .

స్వచ్ఛ గ్రామాల్లో భాగస్వామ్యం కావాలి

కామారెడ్డి రూరల్: స్వచ్ఛగ్రామాల్లో గ్రామ జ్యోతి కమిటీలు భాగస్వామ్యం కావాలని గ్రామ జ్యోతి ప్రత్యేక శిక్షకుడు బత్తుల రవి అన్నారు. కామారెడ్డి మండలం అడ్లూర్ గ్రామంలో మంగళవారం కమిటీ సభ్యులకు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ జ్యోతి ఆశయాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఐకేపీ వీవో అధ్యక్షురాలు, గ్రామ కార్యదర్శి రామక్రిష్ణ పాల్గొన్నారు.

దాతకు సన్మానం

భిక్కనూరు: మండల కేంద్రంలోని సిద్ధరామేశ్వర ఆలయ అభివృద్ధికి నిజామాబాద్‌కు చెందిన చందుపట్ల రాజారాం కుటుంబీకులు రూ.'50,116ను మంగళవారం అందజేయడంతో ఆలయ కమిటీ సభ్యులు రాజారాం దంపతులను సన్మానించారు. సర్పంచ్ నర్సింహారెడ్డి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బహుజన సేన గ్రామ కమిటీ ఏర్పాటు

మాచారెడ్డి: మండలంలోని లచ్చాపేటలో మంగళవారం బహుజనసేన గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మల్కగిరి ఆంజనేయులు, అధ్యక్షునిగా బాల్‌నర్సు, ప్రధాన కార్యదర్శిగా స్వామి, కోశాధికారిగా ప్రేంచంద్, ఉపాధ్యక్షులుగా అనిల్, రవితేజ, అల్లం రవి, దేవరాజ్, ప్రచార కార్యదర్శులుగా ప్రభాస్, శ్రీకాంత్, స్నేహిత్, శివాజీ, రాకేష్, న్యాయ సలహాదారులుగా రాంచంద్రం, రాజు, స్వామి, అల్లం దేవసంజీవ్, సభ్యులుగా ప్రశాంత్, రాజ్‌కుమార్, ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శిగా సురేశ్‌ను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో బాధిత కుటుంబానికి బీమా కంపెనీ మంజూరు చేసిన చెక్‌ను విండో చైర్మన్ వంగేటి చిన్ననర్సారెడ్డి మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన సింగిల్‌విండో సభ్యుడు, రైతు ఈటెపు చంద్రాగౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన భార్య నాగలతకు యూనిటైడ్ ఇండియా ఇన్సూరెన్స్ జారీ చేసి రూ.2లక్షల 50 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో విండో సీఈఓ శ్రీనివాస్, విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లిన జానపద కళాకారులు



రవీంద్రభారతిలో భిక్కనూరు జానపద కళాకారులు

భిక్కనూరు: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించినన తెలంగాణ జానపద కళాకారుల సదస్సుకు భిక్కనూరు మండలం నుంచి కళాకారులు మంగళవారం వెళ్లారు. మండల కళాకారుల సంఘం అధ్యక్షుడు బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, ప్రతినిధులు యాదగిరి, లక్ష్మణ్, సిద్దాగౌడ్ తదితరులు ఉన్నారు.

'ఆరోగ్యలక్ష్మి'ని వినియోగించుకోవాలి

కామారెడ్డి క్రైం: గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యలక్ష్మిని సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ ఎం.డీ జమీల్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 1వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ, కాలనీకి చెందిన బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

'మహిళలు పొదుపు సంఘంలో ఉండాలి'

భిక్కనూరు: ప్రతి మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉండాలని ఐకేపీ ఏపీఎం రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అంతంపల్లిలో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీసీలు మాధురి, జయశ్రీ, అన్నపూర్ణ, వెంకటేశం పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మాచారెడ్డి: పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాని డిమాండ్ చేస్తూ 7వ తేదీన గజ్వేల్‌లో ఆయుత ధర్మదీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మంగళవారం ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహారెడ్డి, మండల కార్యదర్శి మోహన్, టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌నాయక్, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బాబయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.




పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2 + (BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగాలలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

$\therefore$ పైభాగాలలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

$\therefore$ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 + 12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి $\times$ ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి$\times$ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$


$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: ***(AP TET - 2015)***

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న రంగు పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





అలరించిన సాంస్కృతిక సంబరాలు



సాంస్కృతిక సంబరాల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు
- పాల్గొన్న మంత్రి పోచారం

బాన్సువాడ: తెలంగాణ ఏర్పడ్డాక తొలిసారిగా బాన్సువాడ పట్టణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక సంబరాలు పుర ప్రజలను ఆకట్టుకున్నాయి. స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ సంబరాల్లో మండలంలోని 35 పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో ఆకట్టుకొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, దేశ భక్తి, ముఖ్యమంత్రి కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ కోసం చేసిన కృషి పాటల్లో వివరించారు. అన్ని పాఠశాలల విద్యార్థులూ ఒకే స్టేజీపైకి వచ్చి నృత్యాలు చేయడం విశేషం. ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదరిస్తోందని, ఇటీవల నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు చరిత్ర సృష్టించాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, డీఎస్పీ నర్సింహారావు, నాయకులు సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మహ్మద్ ఎజాస్, శ్రీనివాస్, నార్ల ఉదయ్, ఎంఈఓ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రైవేట్ వైద్యుల నిరసన



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న డాక్టర్లు, మెడికోలు



ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వైద్యులు

- జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ..
- మధ్యాహ్నం వరకు ఆసుపత్రుల మూసివేత

నిజామాబాద్‌అర్బన్: భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం బిల్లు రూపొందించడానికి వ్యతిరేకంగా మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ఆసుపత్రులు మూసివేసి నిరసన ర్యాలీ నిర్వహించారు. భారతీయ వైద్యుల సంఘం పిలుపు మేరకు వైద్యులు నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 236 ప్రైవేట్ ఆసుపత్రులు బంద్ పాటించాయి. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో మధ్యాహ్నం బిల్లు ప్రవేశపెట్టగా ఆమోదం పొందలేదు.

విషయం తెలుసుకున్న వైద్యులు వెంటనే నిరసనను నిలిపివేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేశ్ కుమార్ మాట్లాడుతూ ఎంబీబీస్ వైద్య విద్య పూర్తయిన తరువాత ఎగ్జిట్ పరీక్ష పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. యునానీ, ఆయుర్వేద, హోమియో వైద్యులకు ఒక సంవత్సరం శిక్షణ ఇచ్చి వారితో అలోపతి మందులు రాయించి రోగులకు వైద్యం అందించే విధానం సరైంది కాదన్నారు. వైద్యులకు ప్రాతినిధ్యం లేకుండా ప్రభుత్వ అధికారులతో నేషనల్ మెడికల్ కమిషన్ రూపొందించడం సరైందికాదన్నారు. ఈ బిల్లు వల్ల ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యాల పెత్తనం పెరిగి అధిక ఫీజులు వసూలు చేస్తారని, పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కౌలయ్య, కార్యదర్శి భూమారెడ్డి, ఉపాధ్యక్షుడు అజ్జ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి డాక్టర్ తిరుపతిరావు, కోశాధికారి డాక్టర్ విశాల్, వైద్యులు, మెడికోలు పాల్గొన్నారు.

వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ అతిథిగృహాన్ని మంగళవారం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. అలాగే హెల్త్ స్కీం సీఈవో కల్వకుంట్ల పద్మ బుధవారం జిల్లాకు రానున్నారు. ఆమె రెవెన్యూ అతిథి గృహాన్ని పరిశీలిస్తారు.





జైపాల్, కొమలంచ
(ఫొటో పంపిన వ్యక్తి)

నిజాంసాగర్: కొమలంచ గ్రామ శివారులో విద్యుత్ స్తంభాలు వంగడంతో కరెంట్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. ట్రాన్స్ కో ఉన్నతాధికారులు స్పందించి స్తంభాలను, తీగలను సరిచేయాలని స్తానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

హెచ్చరిక బోర్డులేవీ?

- ప్రమాదకరంగా మూలమలుపులు
- తరుచూ ప్రమాదాలు
- ఆందోళన చెందుతున్న వాహనదారులు



ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



సూచిక బోర్డులు లేని మూలమలుపు

పిట్లం:

ప్రభుత్వం కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం చేపడుతోంది. కానీ ప్రమాదకరమైన మూలమలుపుల వద్ద మాత్రం సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు నిత్య కృత్యం అవుతున్నాయి. పిట్లం మండలంలో పిట్లం–అన్నారం, పిట్లం–తడ్కల్, తిమ్మనగర్–బాన్సువాడ, పిట్లం–కాటేపల్లి గ్రామలకు వెళ్లే రహదారుల మూలమలుపుల వద్ద మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సూచిక బోర్డులను ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎదురుఎదురుగా వచ్చే వాహనాలు నియంత్రణ తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారులు గుండా నిత్యం వందల మంది ప్రయాణికులు మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ మూల మలుపుల వద్ద వాహన చోదకులు మలుపుల వద్ద ఎదురుగ వచ్చే ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు సైతం అదుపు తప్పి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఎందరో ప్రమాదాలకు కారణమైన మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాల పాలయిన వారు, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా మూల మలపుల వద్ద రెం డు వైపుల ఆర్అండ్‌బి శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి అని గ్రామస్థులు క్షేత్ర స్థాయిలో ఉన్న ఉన్నతాధికారులకు గ్రామస్థులు కోరుతున్నారు.

పర్యవేక్షణ కరువైంది



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు రోడ్డు వారోత్సవాలు నిర్వహిస్తుంది. కాని ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. కోట్ల రూపాయల విలువైన రోడ్లను నిర్మిస్తున్నారు. కానీ మూలమలుపుల వద్ద సూచిక బోర్డులను ఆర్అండ్‌బీ అధికారులు పెట్టడంలేదు. ఇప్పటికైనా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

– బోడ్లరాజు, పిట్లం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రమాదాలు జరుగుతున్నాయి



మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులలో ప్రమాదాకరమైన మలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయ్యక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపుల వద్ద ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాద సూచికల బోర్డుల ద్వారా వాహన చోదకులకు, గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగం. అధికారులు మూల మలుపుల వద్ద ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. – శేక్ నసిర్, పిట్లం

న్యూస్ బాక్స్

విద్యార్థి మృతికి సంతాపం



మౌనం పాటిస్తున్న నాయకులు, విద్యార్థులు

బాన్సువాడ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్తు షాక్‌కు గురై బాన్సువాడలోని రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థి సందీప్ మృతి చెందగా సంతాప సూచకంగా మంగళవారం బాన్సువాడలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలను బంద్ చేశారు. ఆయా కళాశాలల్లో సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందీప్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, టీజీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగారెడ్డి, ఏబీవీపీ హన్మండ్లు, బీజెవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఖలీల్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బోరుబావుల తవ్వకం

పిట్లం: మండల కేంద్రంలోని మాల కుచ్చ వద్ద, మండలంలోని చిన్న కోగప్‌గల్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మణాల కోసం మంగళవారం బోరుబావుల తవ్వకం పనులను టీఆర్ఎస్ నాయకులు ప్రారంభిచారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో 60 డబుల్ బెడ్‌రూం ఇళ్లు, చిన్నకోడప్‌గల్ గ్రామంలో నిర్మిస్తున్న 50 ఇళ్ల నిర్మణాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, కో ఆప్షన్ శేక్ కరీం, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభు, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

టీఆర్ఎస్‌లో పలువురి చేరిక



మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన పూసలగల్లి వాసులు

బాన్సువాడ: పట్టణంలోని పూసలగల్లిలో గల 48 కుటుంబాల్లోన్ని 250 మంది మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలను ప్రవేశపెట్టడంతో ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. పార్టీలో అందరికీ మంచి ఆదరణ ఉంటుందని, పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, సింగిల్‌విండో చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మహ్మద్ ఎజాస్, ముఖీద్, పూసల గల్లి నేత లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బాన్సువాడ: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మంగళవారం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని, ఈ విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్, మహ్మద్ ఎజాస్, అంజిరెడ్డి, ఎర్వల కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎన్.లచ్చిరాం నాయక్, ప్రధాన కార్యదర్శి డి.పాండురంగం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తేజ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాన్షిరాం, బాన్సువాడ మండల అధ్యక్ష కార్యదర్శులు జె.ప్రతాప్‌సింగ్, బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆదర్శంగా నిలవాలి



శబరిమలలో ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్

నిజాంసాగర్: ప్రజాసంక్షేమంతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని అసెంబ్లీ ఎస్సీకమిటి చైర్మన్ హన్మంత్‌సింధే, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. తెలంగాణ పుననిర్మాణంతో పాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మంగళవారం వేకువజామునల శబరిమల అయ్యప్ప స్వామికి నెయ్యి అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు జెడ్పీచైర్మన్‌కు అక్కడి ఆలయ కమిటీ బాధ్యులు ప్రత్యేక దర్శనం కల్పించారు. అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం శబరిమల నుంచి వారు ఫోన్‌లో విలేకరులతో వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన వరుణయాగం, అభిషేకాలతో పాటు అయ్యప్ప దయతో వర్షాలు కురిశాయన్నారు. వర్షాలు బాగా కురిసినందుకు అయ్యప్ప స్వామికి మొక్కు తీర్చుకున్నామని వారు తెలిపారు. వారివెంట జుక్కల్ టీఆర్ఎస్ నాయకులు సాయాగౌడ్, రజనీకాంత్‌రెడ్డి, సురేశ్‌గౌడ్ తదితరులున్నారు.

ధ్రువీకరణ పత్రాల పరిశీలన



బీర్కూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం–3లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. బీసీ –ఏ కేటగిరికి చెందిన ఒక పోస్టుకు 17మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా స్థానికులా కాదా, అర్హతలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని సూపర్‌వైజర్ కళావతి పేర్కొన్నారు. సర్పంచ్ నర్సయ్య పాల్గొన్నారు.

వెండితెర

బాన్సువాడ
ఎంసీఏ : మహేశ్వరి
2కంట్రీస్ : వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్
జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)
జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)
11.15, 2.15, 6.15, 9.15

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ: అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అందజేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన బాన్సువాడ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దేశాయిపేటలో పాలి హౌస్‌ను, మత్స్యకార భవనాన్ని, సిసి రోడ్లను ప్రారంభించారు. తాడ్కోల్‌లో ఐకెపి భవనాన్ని, రెండు సిసి రోడ్లను, 50 డబుల్ బెడ్‌రూం ఇండ్లను, బోయి సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రైతులకు 24 గంటల పాటు విద్యుత్తు ఇవ్వడం, రూ.4వేల చొప్పున వ్వడం తదితర రైతు సంక్షేమ పథకాలు ఇందుకు నిదర్శనమని అన్నారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 75,116 చొప్పున అందిస్తున్నామని అన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన అన్ని వర్గాల ప్రజలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను వర్తింపజేశామని అన్నారు. ఈ పథకాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ అన్ని వర్గాల వారిని ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు జ్యోతి ప్రకాష్, గంగుల గంగారాం, సొసైటీ చైర్మన్లు ఎర్వల కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, మహ్మద్ ఎజాస్, జంగం గంగాధర్, పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, పిట్ల శ్రీధర్, నార్ల ఉదయ్, నార్ల రవీందర్, పాత బాల కిషన్, భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

అంగన్‌వాడి పోస్టుకు 25 దరఖాస్తులు

నస్రుల్లాబాద్: మైలారం గ్రామంలో కాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టు భర్తీ కొరకు 25 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అగన్‌వాడీ సీడీపీవో అధికారి సమక్షంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

బోరు వాహనం బోల్తా


అదుపు తప్పి పడిపోయిన బోరు వాహనం

పిట్లం: తీమ్మనగర్ గ్రామం సబ్ స్టేషన్ సమీపంలో అదుపుతప్పి బోరు వాహనం బోల్తాపడింది. మండల కేంద్రంలోని సాయిరాం బోర్‌వెల్స్ బోర్‌వాహనం మంగళవారం ఉదయం తీమ్మనగర్ గ్రామం సమీపంలో బోరు వేయడానికి వెళ్లి పంట పోళాల్లో ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడి పోయింది. ఘటనలో ఏవరికీ గాయాలు కాలేదు.

ఇసుక ట్రాక్టర్‌ల సీజ్

జుక్కల్: మండల కేంద్రంలో రెండు ఇసుక ట్రాక్టర్‌లను మంగళవారం సీజ్ చేసినట్లు ఏస్సై కాశీనాథ్ పెర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండడంతో పట్టుకున్నామని అన్నారు. ఇసుక అక్రమ తరలింపుపై తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. తహసీల్దారు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దోషరహిత రికార్డుల గ్రామాల ప్రకటన


1బి పత్రం అందజేస్తున్న తహసీల్దార్

బీర్కూర్: మండలంలోని సంభాపూర్, నాగాపూర్, దామరంచ గ్రామాలను దోషరహిత రెవెన్యూ రికార్డు గ్రామాలుగా మంగళవారం తహసిల్దార్ కిష్టానాయక్ ప్రకటించారు. ఆయా గ్రామాల్లోని 1034 మంది రైతులకు సవరించిన తప్పుల్లేని 1బిలను పంపిణీ చేశారు. రైతులు, ఖాతాసంఖ్య, విస్తీర్ణం, ఇతర వివరాలను పంచాయతీ కార్యాలయ గోడలపై అతికించారు. సంభాపూర్ గ్రామంలో ఆర్డీవో కార్యాలయ ఏవో వెంకట్రావ్, వసీమ్‌లు 1బి లను పంపిణీ చేయగా, దామరంచలో తహసీల్దార్ కిష్టానాయక్, స్థానిక సర్పంచ్ బోయిని శంకర్, ఎంపీటీసీ గంగాధర్‌లతో కలిసి పహణీలు పంపిణీ చేశారు.

జీపీ అభివృద్ధికి సహకరించాలి


మాట్లాడుతున్న సర్పంచ్

నిజాంసాగర్: ఇంటి పన్నులతో పాటు కుళాయి పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరిం అందించాలని గ్రామ సర్పంచ్ గొట్టం అనుసూజ అన్నారు. మంగళవారం నర్వలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఇంటి పన్నులో పాటు కుళాయి పన్నులు, ట్యాక్సులను చెల్లించాలన్నారు. మురికి కాలువల పరిశుభ్రతతో పాటు విద్యుత్‌స్తంభాలకు వీధి బల్బుల బిగింపుకు గ్రామస్థులు సహకరించాలన్నారు. ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్థానిక నాయకులు గొట్టం నర్సింలు, గొర్గంటి బాల్‌రాజ్, నాగయ్య, ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రఘుపతిరెడ్డి, కారోబార్ జంగం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పన్నుల వసూలుకు స్పెషల్‌డ్రైవ్



నిజాంసాగర్: కొమలంచ గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్లకు మంగళ వారం స్థానిక పంచాయతీ కార్యదర్శి క్యాకప్ప స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ పన్నులు చెల్లించాలని గ్రామస్థులను కోరారు. ఇంటి పన్నలతో పాటు కుళాయి పన్నులు చెల్లించాలన్నారు. ఇంటింటా తిరుగుతూ రూ.5,232 వసూలు చేశారు. స్థానిక కారోబార్ తదితరులున్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నస్రుల్లాబాద్: నస్రుల్లాబాద్ మండలం నెమ్లీ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మంగళ వారం పట్లోళ్ల మోహన్‌రెడ్డి కుమార్తె సుచరిత బ్యాగులను పంపిణీ చేశారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన కూతురు సుచరిత కోరిక మేరకు ఆమె దాచుకున్న పాకెట్ మనీతో పిల్లలకు బ్యాగులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులలో ఎస్ ఏ1లో ప్రథమ స్థానంలో నిలిచిన గాండ్ల ప్రమీలకు రూ.10వేల నగదు అందిస్తామన్నారు. పాఠశాలను దత్తత తీసుకొని శ్రీ షిర్డీ సాయి ఆలయం వలే అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ పట్లోళ్ల మోహన్ రెడ్డిని సన్మానించారు.శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బ్యాగులను పంపిణీ చేస్తున్న దృశ్యం

Zone Guide

నేడు గ్రామసభలు

నస్రుల్లాబాద్: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామ సభలను నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి భరత్ కుమార్ తెలిపారు. నస్రుల్లాబాద్, సంగం, బొప్పాస్‌పల్లి, మైలారం, నెమ్లీ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉదయం 10.30 గంటలకు సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జుక్కల్ : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం టీటీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. మండల విద్యాధికారి రాములు టీటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్ఎం రాజు, గోపాల్, గంగోని శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, గంగాధర్, చంద్రకాంత్‌గౌడ్, జయశ్రీ, విజ య, అపర్ణ, రవిచందర్, సాయన్న పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

జుక్కల్: ప్రధాన మంత్రి కృషి యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ అంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుల్లా గ్రామంలో రైతులతో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సంచాయి యోజన పథకంలో భాగంగా రైతులకు రాయితీపై బోర్లు వెయ్యడం, పర్కులేషన్ ట్యాంకు, గట్టు ప్రాంత భూముల అభివృద్ధి చేస్తామని అన్నారు. మండలంలో గుల్లా గ్రామాన్ని ఎంపిక చేసినట్టు తెలిపారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధరావరావుదేశాయ్, సర్పంచ్ వైశాలి, వ్యవసాయధికారి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

నాగరాజుగౌడ్
తహసీల్దార్, నిజాంసాగర్
అంశం : రికార్డుల పరిశీలన



- మండలంలో రెవెన్యూ గ్రామాలు ఎన్ని ఉన్నాయి?
- మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు గాను 30 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో ఎన్ని బృందాలు పనిచేశాయి?
- రెవెన్యూ గ్రామాల వారిగా మూడు బృందాలు, 100 రోజుల పాటు భూముల శుద్దీకరణ నిర్వహించారు.
- మండలంలో ఉన్న భూముల వారిగా సర్వే నంబర్లు ఎన్ని ఉన్నాయి?
- మండలంలోని 30 రెవెన్యూ గ్రామాల్లో 40,895 సర్వేనంబర్లు ఉండగా 25,767 సర్వే నంబర్లల్లో భూములు క్లియర్‌గా ఉన్నాయి. 15,048 సర్వే నంబర్లల్లోని భూములను సవరించాం.
- భూముల రికార్డుల్లో తప్పుల పరిశీలన ఎప్పటిలోగా పూర్తవుతుంది?
- గ్రామాల వారీగా రికార్డు ప్రకారంగా ఉన్న భూములు చేశాం. పట్టా నంబర్లు, రైతుల పేర్లు, సర్వే నంబర్లు, భూముల్లో తేడాలను సరి చేశాం.
- కొత్త పాసుపుస్తకాలు ఎప్పుడు ఇస్తారు?
- ప్రస్తుతం రెవెన్యూ భూముల రికార్డులు సరిచేసి మ్యానువల్ పహణీలతో పాటు ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ ప్రక్రియ చేపడుతున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాస్ పుస్తకాలను అందజేయనుంది.





ఎల్లారెడ్డి: పట్టణంలోని ఫైర్ స్టేషన్ పక్కనున్న కాలనీలో రోడ్డు పక్కన మురికి నీరు నిలిచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి కాలనీలో మురికి కాలువ నిర్మాణం చేయాలని వారు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

కనీస ఏర్పాట్లు కరువు

- అంగన్‌వాడి టీచర్ పోస్టులకు భారీగా దరఖాస్తులు
- సర్టిఫికెట్లను పరిశీలించిన అధికారులు
- అభ్యర్థులకు తప్పని ఇబ్బందులు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి టీచర్ (మెయిన్, మినీ), వర్కర్, పోస్టులకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. పలు పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఎల్లారెడ్డి ఐసీడీఎస్ సీడీపీవో సునంద పరిశీలించారు. ఎల్లారెడ్డి ప్రాజెక్టు పరిధిలో 13 అంగన్‌వాడి మెయిన్ టీచర్ పోస్టులకుగాను 282 మంది దరఖాస్తులు చేయగా, 4 మిని అంగన్ వాడి టీచర్ పోస్టులకు 38 మంది, 15 హెల్పర్ పోస్టులకు 66 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఆమె తెలిపారు. దరఖాస్తు దారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరయ్యారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విశాల, శ్రీప్రియ ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల్లో చాలా మంది చిన్నారులతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు తరలివచ్చారు. సీడీపీవో కార్యాలయం ఆవరణలో టెంట్ ఏర్పాటు చేశారు. కానీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో టెంటుసరిపో లేదు. తాగడానికి నీటి వసతి కల్పించలేదని దరఖాస్తు దారులు ఆవేదన వ్యక్తం చేశారు. కింద కూర్చుని చంటి పిల్లలతో ఇబ్బందులకు గురయ్యామని అన్నారు.



హాజరైన అభ్యర్థులు



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తాగునీరు కూడా లేదు



అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేశాను. సర్టిఫికెట్ల వెరివిఫికేషన్ ఉన్నదంటే గోపాల్‌పేట నుంచి చంటి పిల్లలతో వచ్చాము. అధికారులు కనీసం తాగడానికి నీటి సౌకర్యం కూడా కల్పించలేదు.

- పద్మ, గోపాల్‌పేట్

ఒకే కార్పెట్ వేశారు



అంగన్‌వాడి టీచర్ పోస్టులకు దరఖాస్తు చేశాను. చంటి పిల్లలతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం వచ్చాను కూర్చునేందుకు సరిపడా కార్పెట్లు కూడా లేవు. తాగేందుకు నీరు కూడా లేదు.

- శోభ, తిమ్మారెడ్డి

తాగునీటి సౌకర్యం కల్పించాం

సర్టిఫికెట్ వెరిఫికెషన్ కోసం వచ్చిన అభ్యర్థుల కోసం తాగునీరు సౌకర్యాన్ని కల్పించాం. ఆఫీసులో తాగు నీరు అందుబాటులో ఉంచాం.

- సునంద, సీడీపీవో

న్యూస్ బాక్స్

డైరీల ఆవిష్కరణ



ఎల్లారెడ్డిరూరల్: తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీలను ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. 2018 నూతన సంవత్సరానికి చెందిన డైరీలను వ్యవసాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ శాఖ ఏడీఏ రత్న, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, తాడ్వాయి, సదాశివనగర్, గాంధారి మండలాల వ్యవసాయశాఖ అధికారులు సంతోష్‌కుమార్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో రజత పతకం



గాంధారి: రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో మండల పరిధిలోని పేట్‌సంగెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి రాజేష్ రజత పతకం సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. డిసెంబర్‌లో కరీంనగర్ పట్టణంలో అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన కుస్తీ పోటీల్లో 35 కిలోల విభాగంలో రాజేష్ రజత పథకం సాధించినట్లు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

తాడ్వాయి: ఎర్రపహాడ్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ 65 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేయడం జరిగిందన్నారు. అందులో హైరిస్కు ఉన్న 21మంది గర్భిణులను కామారెడ్డికి ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తామని, మిగత వారిని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరి చేస్తామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

డీలర్లు నష్టపోకుండా చర్యలు తీసుకుంటాం

గాంధారి: మండల పరిధిలోని రేషన్ డీలర్లు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన రేషన్ డీలర్లతో సమీక్షించారు.బియ్యం తూకంలో ఒక్కో బస్తాకు రెండు నుంచి మూడు కిలోల తరుగు వస్తోందని, దీంతో తీవ్రంగానష్టపోతున్నామని డీలర్లు తహసీల్దార్‌తో మొరపెట్టుకున్నారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గోదాంల్లో తూకం వేసి పంపించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బయోమెట్రిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నామని, కొంద రి వేలి ముద్రలు రావడంలేద న్నారు. లబ్ధిదారులు ఆందోళన చేస్తున్నారన్నారు. వేలిముద్రలు రాని లబ్ధిదారులకు ఆయా గ్రామాల వీఆర్వోల వేలిముద్రలతో బియ్యం పంపిణీ చేస్తామని, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని తహసీల్దార్ అన్నారు.

నిందితులను అరెస్ట్ చేయండి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

నాగిరెడ్డిపేట:తహసీల్దార్ మంత్రూనాయక్‌ను కులంపేరుతో దూషించిన నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన బొల్లు నర్సింహారెడ్డితోపాటు తాండూర్‌కు చెందిన మహ్మద్ కుత్బొద్దీన్, అవజాద్ మోహినొద్దీన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మండలానికి చెందిన ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం సభ్యులు మంగళవారం ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బంజారా సేవాసంఘం సభ్యులు దేవిసింగ్, బన్సి, వసూరాం తదితరులున్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎల్లారెడ్డిరూరల్: పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతను సాధించాలని ఎంఈవో వెంకటేశం విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని మాచాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈవో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి వంద శాతం ఉత్తీర్ణతను సాధించి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక తరగతులను నిర్వహించి వెనుక బడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. సాతెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని వారానికి మూడు గుడ్లు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో


లోకల్ వాయిస్

బీటీ రోడ్డు వేయాలి



ఎల్లారెడ్డి: మండలంలోని సోమార్‌పేట్ గ్రామానికి బీటీ రోడ్డు లేక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బీటీ రోడ్డు లేక పోవడం వలన వాహనాలు తరుచూ పాడవుతున్నాయి. గ్రామానికి అధికారులు బీటీ రోడ్డు వేసి ఇబ్బందులను తొలగించాలి.

- దుంపల సాయిలు, సోమార్‌పేట్



వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: ఎంసీఏ
11.00, 2.00, 6.00, 9.00

భక్తిభావం అలవర్చుకోవాలి

సదాశివనగర్: ప్రతిఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూంపల్లి గ్రామ స్టేజీ వద్ద గల అంబరీశుని జాతర ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. గుట్టను ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్, సీడీసీ చైర్మన్ నారెడ్డి లింగారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల భాస్కర్, సర్పంచ్ లక్ష్మీబాయి భాస్కర్ రావ్, ఉపసర్పంచ్ బాగాగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శంకర్ నాయక్, మండల సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ నారాయణ రావ్, నాయకులు విఠల్‌రావ్, తీపిరిసెట్టి రమేశ్, భూంరెడ్డి, ప్రవీణ్, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతర

భూంపల్లి గ్రామ స్టేజీ వద్ద గల అంబరీశుని జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎత్తున భక్తులు తరలివచ్చారు. గుట్టపై ఉన్న అంబరీశుని గుడి వద్ద పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వద్ద ప్రభాకర్ స్వామి, మహదేవ్ స్వామి, కృష్ణస్వామి, కృష్ణానంద స్వామి, చంద్రమౌళి చేసిన ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో స్వాములను సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

గాంధారి: ఈ నెల 26 వరకు అన్ని గ్రామాల్లో వందశాతం వ్యక్తి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కావాలని ఏపీడీ శ్రీనివాస్ సింగ్ అన్నారు. మంగళవారం ఆయన మండలాన్ని సందర్శించారు. ఎంపీడీవో సాయాగౌడ్‌తో కలిసి బూర్గుల్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పోతంగల్ జీపీ పరిదిలోని రాంపూర్‌గడ్డ తండా వద్ద ఏర్పాటు చేసిన నర్సరీనీ పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాది హామీ సిబ్బందితో సమీక్షించారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రచారం

నాగిరెడ్డిపేట: మాల్తుమ్మెదలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై మంగళవారం ఉపాధిహామీ, ఐకెపి అధికారులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈజీఎస్ ఏపీవో సక్కుబాయి,ఐకేపీసీసీ దత్తు, ఫీల్డ్‌అసిస్టెంట్ సాయిలు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పనుల పరిశీలన

లింగంపేట: భవానిపేట, బాణాపూర్ గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డి వెంకటేశం మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం నిర్మించుకున్న వారికి ఒక్కొక్కరికి రూ. 6వేల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి పండరి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, కార్యదర్శి రమేష్, రాజయ్య, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్, రాము పాల్గొన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న అధికారులు

కుమ్మరి వృత్తికి పూర్వవైభవం రావాలి

రామారెడ్డి: కుమ్మరి వృత్తికి పూర్వవైభవం తీసుసుకోరావాలని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. మండల కేంద్రం రామారెడ్డిలో జరిగిన మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి శ్రీనివాస్(రామారెడ్డి), ఉపాధ్యాక్షుడిగా శనిగారం సంతోష్(పోసానీపేట), ప్రధాన కార్యదర్శిగా మురళి(అన్నారం) కోశాధికారిగా శనిగారం బాలయ్య(రెడ్డిపేట) కార్యదర్శిగా భానుచందర్(గిద్ద)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు. కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు విఠల్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, శంకర్, రాజయ్య, రాములు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.



కుమ్మరి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

క్యాలెండర్ ఆవిష్కరణ

తాడ్వాయి: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండరును ఎంఈవో రామస్వామి ఆవిష్కరించారు. సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. ఉపాధ్యాయులు సాయిలు, స్వామి, నర్సయ్య, భస్వరాజు పాల్గొన్నారు.



పోస్టర్ల ఆవిష్కరణ



లింగంపేట: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తహసీల్దార్ మోతీసింగ్ ఆయుత ధర్మదీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌సింగ్ మాట్లాడారు. గజ్వేల్‌లో జనవరి 7వ తేదీన తలపెట్టిన ఆయుత ధర్మదీక్షకు ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. మహమ్మారి సీపీఎస్‌ను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వయ్య, వీరేంద్ర ప్రసాద్, పండరి, సంతోష్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

లింగంపేట: మండల కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించనున్న టీ–మాస్ మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్వాహణ కమిటీ సభ్యుడు వెంకట్‌గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడారు. రాష్ట్రవాప్తంగా ప్రజాసామాజిక సంఘాలు 340 ఏర్పడినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘాల సభ్యులు ప్రజాసమస్యలపై ఉద్యమించడానికి హక్కులను సంరక్షించుకోవడానికి సామాజిక సంఘాలు ప్రజాసంఘాలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 5వ తేదీన మండల కేంద్రంలోని రామాలయంలో ప్రజాసంఘాల సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మోహన్, సాయిలు, వినోద్ తదితరులున్నారు.

టీ మాస్ సర్వే ప్రారంభం

గాంధారి: ప్రజల సమస్యలను తెలుసుకోడానికి టీమాస్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే ప్రారంభించినట్లు టీమాస్ మండల కన్వీనర్ మోతిరాం నాయక్ తెలిపారు. కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని ఆరోపించారు. దళితులకు కుటుంబానికి మూడెకరాల సాగు భూమి, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మర్చిపోయారని ఆరోపించారు. సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11 నుంచి తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని అన్నారు.

Zone Guide

నేడు మండల సర్వసభ్య సమావేశం

లింగంపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు. అధికారులు తమతో అభివృద్ధి ప్రణాళికలు వెంకట తీసుకుని రావాలన్నారు.

నేడు సావిత్రి బాయి పూలే జయంతి

తాడ్వాయి: మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలకు అంబేద్కర్ సంఘం సభ్యులు తరలిరావాలని ఆసంఘం మండల అధ్యక్షుడు పోతరాజు సాయిలు, ఉపాధ్యక్షుడు కొత్త పల్లి గంగారాం అన్నారు. వారు మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. దేశ మహిళల కోసం పోరాడిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘలా సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

నేడు ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

తాడ్వాయి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఫీల్డు అసిస్టెంట్ల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడీవో లక్ష్మి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఏపీవో తోపాటు, ఈసీ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఫీల్డు అసిస్టెంటులు, టెక్నికల్ అసిస్టెంటులు ఉఫాధిహామి రికార్డులతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

అయ్యప్ప స్వాముల ఆరట్టు ఊరేగింపు



లింగంపేట: మండల కేంద్రంలో మంగళవారం అయ్యప్ప స్వాముల ఆరట్టు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. రామాలయంలో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రవిగౌడ్, శ్రీకాంత్, సత్యనారాయణ, చంద్రమౌళితో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



– దేవేందర్ రెడ్డి, ఆర్డీవో, ఎల్లారెడ్డి

అంశం : రికార్డుల పరిశీలన

- ఎల్లారెడ్డి డివిజన్‌లో ఎన్ని రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి?
- ఎల్లారెడ్డి డివిజన్‌లో 109 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.
- డివిజన్‌లో ఎన్ని గ్రామాలలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పూర్తయింది?
- డివిజన్‌లో 109 గ్రామాలలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పూర్తయింది.
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో 1బీ వివరాల ఆన్‌లైన్ నమోదు ఎంత వరకు పూర్తయింది?
- రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో 1బీ వివరాల ఆన్‌లైన్ నమోదు 65 శాతం పూర్తయింది.
- నూతన పట్టాపాస్ పుస్తకాలను రైతులకు ఎప్పటి నుంచి అందజేస్తారు?
- పట్టా పాస్ పుస్తకాలను ఈనెల 26 నుంచి అందజేస్తాం.